


ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
3-2-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 153

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# వేలకోట్లు కూడాబెడితే ప్రశ్నించవద్దా



## అడ్డంగా సంపాదించి.. అధికార దుర్వినియోగం చేసి

## బిఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ సిఎం రేవంత్

## రావినారాయణరెడ్డి లాంటి నేతలు అరుదని కితాబు

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** తెలంగాణలో పదవులన్నీ కేసీఆర్ కుటుంబం అనుభవించి, అక్రమంగా సంపాదించిందని సిఎం రేంవత్ రెడ్డి అన్నారు. వందల ఎకరాల ఫామ్‌హౌస్‌లు, వేల కోట్ల వ్యాపారాలు మీకెలా వచ్చాయి..? బీఆర్ఎస్ నేతలు చేయాల్సిన తప్పులన్నీ చేశారు. నేరాలు చేస్తాం.. ప్రశ్నించవద్దని మీరెలా అంటారు? అక్రమ మార్గాలు ఎంచుకున్నప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా

2లో

## బుల్లెట్ ట్రైన్ హబ్‌గా హైదరాబాద్

### భారత్ సరిహద్దుల్లోకి చైనా చొరబాట్లు

### ఆర్మీ మాజీ చీఫ్ నరవణెళి పుస్తకంలో వెల్లడి

### సభలో మాట్‌అలాడకుండా అడ్డుకున్నారు: రాహుల్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి: భారత సరిహద్దుల్లోకి చైనా సైన్యం చొరబడుతోందనే



# నైనీ టెండర్లలో అక్రమాలు నిజమే!



## తేల్చి చెప్పిన కేంద్ర సాంకేతిక కమిటీ?

### సైట్ విజిట్ సర్టిఫికెట్ నిబంధనతో టెండర్ ప్రక్రియపై ప్రభావం

రాష్ట్రంలో తీవ్ర వివాదం రేపిన సింగరేణి నైనీ బ్లాక్ టెండర్ల ప్రక్రియలో అవకతవకలు జరిగిన విషయం నిజమేనని తేలినట్టు తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వం నియమించిన సాంకేతిక కమిటీ ఈ విషయాన్ని నిర్ధారించినట్టు సమాచారం. టెండర్ల ఖరారులో కచ్చితమైన నిబంధనలు పాటించలేదని, బోర్డుకు ఉన్న స్వయంప్రతిపత్తి హోదాను అడ్డం పెట్టుకొని యథేచ్ఛగా నిబంధనలు ఉల్లంఘించారని కమిటీ గుర్తించినట్టు తెలిసింది.

**ప్రభాత సూర్య :ఇన్వెస్టిగేషన్ బ్యూరో :**

అంతేకాకుండా.. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) నిధులను కూడా ఇష్టానుసారంగా ఖర్చు చేశారని, ఉద్దేశించిన లక్ష్యం కోసం నిధుల వినియోగం జరగలేదని తేల్చినట్టు సమాచారం. స్థానిక ప్రజల సంక్షేమం, విద్య, వైద్యం కోసం ఉపయోగించాల్సిన సీఎస్ఆర్ నిధులను దారి మళ్లించి దుబారా చేశారని గుర్తించినట్టు తెలిసింది.

- మిగతా 2వ పేజీలో

- సెల్ఫ్ డిక్లరేషన్ కు బదులు సర్టిఫికెట్ పొందాలనడం దురుద్దేశమే
- సీఎస్ఆర్ నిధులనూ ఉద్దేశించిన లక్ష్యం కోసం ఖర్చు చేయలేదు
- సింగరేణిపై కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖకు కమిటీ ప్రాథమిక నివేదిక
- మెస్సీ ఈవెంట్‌కు 10 కోట్లు ఖర్చు చేయడంపై అభ్యంతరం
- నిధుల మళ్లింపు వెనుక ఉన్న అధికారిపై విచారణకు సిఫారసు



## వికసిత భారత్ లక్ష్యానికి అనగుణంగా బ్జడెట్

### పోలవరం ప్రాజెక్టుకు రూ.3 వేల కోట్లకు పైగా నిధులు

### గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల కోసం రూ.500 కోట్లు

### బడ్జెట్‌పై ఎంపి పురందేశ్వరి వ్యాఖ్య

## కులం కాదు..గుణం చూసి ఓటేయండి

2లో

### మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాం

### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** మున్సిపల్ ఎన్నికల్లో కులం కాదని.. గుణం చూసి ఓటేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. పైసలు కాదని.. పని చేసేవారికి ఓటు వేయాలని సూచించారు.





## గ్యారెంటీల పేరుతో ఓట్లు దండుకున్న కాంగ్రెస్

### బూటకపు హామీలు - మోసపూరిత వాగ్దానాలు

### ఛార్జ్‌షీట్ విడుదల చేసిన బిజెపి చీఫ్ రామచంద్రరావు

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ఓట్లు దండుకున్నదే కానీ ప్రజలకు చేసిందేమీ లేదని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు విమర్శించారు.



## సిట్ చీఫ్ సజ్జన్నార్ వ్యాఖ్యలు సరికాదు

### చట్టవిరుద్ధ ఫోన్ ట్యాపింగ్ అని ఎలా ప్రకటిస్తారు

### ఇది పోలీస్ మాన్యువల్‌కు వ్యతిరేకం అని తెలియదా

### కెసిఆర్ విచారణ తరవాత ప్కటనపై హరీష్ రావు అభ్యంతరం

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** చట్టవిరుద్ధ ఫోన్ ట్యాపింగ్ కేసులో కెసిఆర్ విచారణ ముగిసిందని నగర పోలీస్ కమిషనర్, సిట్ ఇన్‌ఛార్జ్ సజ్జనార్ చేసిన ప్రకటనపై మాజీ మంత్రి హరీశ్‌రావు సీరియస్ అయ్యారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం విచారణలోనే ఉన్నప్పుడే ఇల్లీగల్ అని ఎలా తేల్చేశారని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ ఇల్లీగల్ అవునా కాదా అనేది ఇండియన్ టెలిగ్రాఫ్ చట్టం నిర్ణయించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ వ్యాఖ్యలను కోర్టు ధిక్కరణ కింద పరిగణించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై విచారణ కొనసాగుతున్న దశలోనే దీనిని అక్రమంగా పేర్కొనడం చట్ట విరుద్ధమని హరీశ్‌రావు తెలిపారు.

2లో

## కవిత వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందన

### కేటీఆర్ మాటలు రాచరికపు పోకడలకు నిదర్శనంగా ఉన్నాయన్న కవిత

### కవిత గురించి స్పందించాల్సిన అవసరం లేదన్న కేటీఆర్

### ప్రతి వ్యాఖ్యకు కౌంటర్ ఇవ్వాల్సిన అవసరం లేదని వ్యాఖ్య

## పట్టణాల్లో కాంగ్రెస్‌నే గెలపించండి

- బిఆర్ఎస్‌ను ఓడిస్తేనే అభివృద్ధి సాధ్యం
- బిజెపికి 8మంది ఎంపిలున్నా రాష్ట్రానికి శూన్యం
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపు

రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రజలకు పిలుపునిచ్చారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పట్టణ ప్రాంత ప్రజలకు ఒరిగిందేమీ లేదని, అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు.

2లో



## ఫోన్ ట్యాపింగ్ దుశ్చర్యలు బయటపడాల్సిందే

### దోషులు ఎవరో తేల్చాల్సి ఉంది

### ఎవరిపైనా కక్షసాధింపు చర్యలు లేవు

### మంత్రి శ్రీధర్ బాబు స్పష్టీకరణ

# నైనీ టెండర్లలో అక్రమాలు నిజమే!

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖకు సాంకేతిక కమిటీ ప్రాథమిక నివేదికను అందజేసినట్టు సమాచారం. ఈ కమిటీలోని కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ చేతన్ శుక్లా, డైరెక్టర్ మారపల్లి వెంకటేశ్వర్లు బృందం సింగరేణిలో క్షేత్రస్థాయిలో పర్యటించింది. సింగరేణి కేంద్ర కార్యాలయంలో టెండర్లకు సంబంధించిన ఫైళ్లను పరిశీలించింది. నైని కోల్ బ్లాక్ మైన్ డెవలపర్, ఆపరేటర్ (ఎండీవో) నియామకం కోసం గతేడాది నవంబర్ 28న జారీ చేసిన టెండర్ ఆహ్వాన నోటీసును విశ్లేషించింది. కొత్తగా చేర్చిన నిబంధనలు, టెండర్ రద్దుకు కారణాలేంటి? అనే అంశాల మీద ప్రధానంగా దృష్టి కేంద్రీకరించి వివరాలు సేకరించినట్టు తెలిసింది. సింగరేణి కొత్తగా రూపొందించి అమలుచేసిన టెండర్ నిబంధనకు, ఇతర కంపెనీలు అనుసరిస్తున్న నిబంధనలకు మధ్య ఉన్న వ్యత్యాసాలను పోల్చారని సమాచారం.నైని టెండర్ల నిబంధనల్లో అక్రమాలు జరిగినట్టుగా సాంకేతిక కమిటీ నిర్ధారించినట్లు తెలిసింది. సైట్ విజిట్ సర్టిఫికెట్ తప్పనిసరి అనే నిబంధన టెండర్ ప్రక్రియను తీవ్ర ప్రభావితం చేసిందని సాంకేతిక కమిటీ నిర్ధారించినట్టు సమాచారం. సెల్ఫ్ డిక్లరేషన్ పద్ధతిని అనుమతిస్తే సరిపోతుందని, 'నేను సైట్ చూశాను, అకడి



పరిస్థితులు నాకు తెలుసు' అని బిడ్డర్ సంతకం చేసి ఇస్తే సరిపోతుందని, కానీ సింగరేణి ఒక ప్రభుత్వ రంగ సంస్థ అయినా, కేంద్ర సంస్థల కంటే భిన్నమైన నియమాన్ని పాటించడంపై కమిటీ ఆశ్చర్యం వ్యక్తం చేసినట్టు సమాచారం. అధికారులు స్వయంగా సంతకం చేసి సర్టిఫికెట్ ఇవ్వాలనే నిబంధన బిడ్డర్లను అడ్డుకునేందుకేనని కమిటీ నివేదికలో చెప్పినట్లు తెలిసింది. అధికారులు ఎవరికి సర్టిఫికెట్ ఇస్తే వారే టెండర్ వేయడానికి అర్హులవుతారని, వందలాది ఇతర కంపెనీలు సెల్ఫ్ డిక్లరేషన్‌ను అనుమతిస్తున్నప్పుడు, ఇకడ మాత్రమే సర్టిఫికెట్ అడగడం వెనుక వ్యక్తిగత లబ్ధి పొందే దురుద్దేశం ఉందని కమిటీ నిర్ధారించినట్టు సమాచారం.

### మెస్సీ కార్యక్రమానికి 10 కోట్ల ఖర్చు..

సింగరేణి సంస్థకు చెందిన కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల దుర్వినియోగంపైనా కమిటీ విచారణ చేసినట్టు తెలిసింది. అంతర్జాతీయ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీతో ఒక ప్రైవేట్ సంస్థ నిర్వహించిన ఈవెంట్‌కు సింగరేణికి సంబంధించిన సీఎస్ఆర్ నిధులను ఖర్చు చేయడాన్ని సాంకేతిక కమిటీ తప్పుబట్టినట్టు సమాచారం. బోర్డుకు ఉన్న స్వతంత్ర అధికారాన్ని అడ్డంపెట్టుకొని ఉద్దేశపూర్వకంగా రూ.10 కోట్ల సింగరేణి సీఎస్ఆర్ సొమ్మును దుబారా చేశారని, దీనికి సింగరేణి అప్పటి సీఎండీ బాధ్యత వహించాల్సి ఉంటుందని నివేదికలో పొందుపరిచినట్టు తెలిసింది. సింగరేణితో ప్రభావితమయ్యే స్థానిక ప్రజల విద్య, వైద్యం, ఆరోగ్యం, అభివృద్ధి కోసం ఖర్చు చేయాల్సిన నిధులను ప్రైవేట్ ఈవెంట్లకు కేటాయించారని, ఇది క్షమించరాని తప్పిదమని కమిటీ వ్యాఖ్యానించినట్టు సమాచారం. ఈ నిధుల మళ్లింపు వెనుక ఉన్న ఉన్నతాధికారుల పాత్రపై విచారణ జరపాలని సూచించినట్టు చెప్తున్నారు.

# సిట్ చీఫ్ సజ్జన్నార్ వ్యాఖ్యలు సరికాదు

(మొదటి పేజీ తరువాయి)

కానీ ఈ తరహా వ్యాఖ్యలు సిట్ చీఫ్ సజ్జనార్ చేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తుందని విమర్శించారు. రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యంలో న్యాయస్థానం తుది తీర్పు ఇచ్చే వరకు ఏ ఆరోపణను కూడా నేరంగా పరిగణించకూడదన్నది స్థిరమైన న్యాయసూత్రమని ఆయన స్పష్టం చేశారు. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 21లో భాగమైన డాక్టరిన్ ఆఫ్ ప్రిజంప్షన్ ఆఫ్ ఇన్నెసెన్స్ చెబుతుందని తెలిపారు. దర్యాప్తు చేయడమే పోలీసుల బాధ్యత తప్ప.. తీర్పు చెప్పే అధికారం వారికి లేదని వ్యాఖ్యానించారు..ఫోన్ ట్యాపింగ్ చట్టబద్ధమా? కాదా అన్నది భారత టెలిగ్రాఫ్ చట్టంలోని సెక్షన్ 5(2), ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ అలాగే పీయూసీఎల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఉందో లేదో న్యాయస్థానమే నిర్ణయించాల్సి ఉంటుందని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కానీ కేసీఆర్ సిట్ విచారణ పూర్తయ్యిందని చేసిన అధికారిక ప్రకటనలోనే అక్రమమం అని తేల్చడం సరికాదని అన్నారు. సిట్ చీఫ్ సజ్జనార్ వ్యాఖ్యలు దర్యాప్తు ఫలితంపై ముందస్తు అభిప్రాయంతో ఉన్నట్లు కనిపిస్తున్నాయని హరీశ్‌రావు తెలిపారు. ఇది ఆలిండియా సర్వీసెస్ (కండక్ట్) రూల్స్ 1968కు విరుద్ధమని అన్నారు. మాజీ సీఎం, ప్రతిపక్ష నాయకుడికి సంబంధించి రాజకీయంగా సున్నితమైన అంశంలో ఇలాంటి వ్యాఖ్యలు రావడం ద్వారా దర్యాప్తులో నిష్పక్షపాతత్వంపై అనుమానాలను కలిగిస్తున్నాయని తెలిపారు. విచారణకు ముందే తప్పు జరిగిందనే భావన కలిగించేలా చేసిన ప్రకటనలు ప్రజలకు న్యాయవ్యవస్థపై ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీస్తాయని అన్నారు. పోలీస్ కమ్యూనికేషన్లను రాజకీయ కథనాలను బలపరిచేందుకు ఉపయోగించరాదని స్పష్టం చేశారు. దర్యాప్తు సంస్థలు స్వతంత్రంగా, వృత్తిపరంగా చట్ట పరిధిలోకి లోబడే పనిచేయాలని హరీశ్‌రావు సూచించారు. పోలీసుల ప్రకటనల ద్వారా కాకుండా తీర్పులను కోర్టులు ఇవ్వాలని అన్నారు. రాజ్యాంగ పరిమితులను దర్యాప్తు సంస్థలు విస్మరిస్తే ప్రజాస్వామ్యం నిలవదని హెచ్చరించారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్‌ను సీట్ చీఫ్ ఎందుకు గుర్తించడం లేదని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో హరీష్‌రావు ఒక పోస్టు పెట్టారు. పోలీసులకు దర్యాప్తు బాధ్యత మాత్రమే అప్పగించబడిందని, విచారణ దశలో ఏదైనా చర్యను చట్టవిరుద్ధమని ప్రకటించడానికి పోలీసులు న్యాయమూర్తులో లేదా న్యాయనిర్ణేతలో కాదని పేర్కొన్నారు.

### వికసిత భారత్ లక్ష్యానికి అనగుణంగా బ్జడెట్

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** వికసిత భారత్ లక్ష్యాన్ని చేరుకునేలా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బ్జడెట్ ఉందని బిజెపి ఎంపి పురందేశ్వరి అన్నారు. కర్తవ్య స్ఫూర్తిని కొనసాగించేలా బడ్జెట్ ఉందని పేర్కొన్నారు. సోమవారం ఢిల్లీ వేదికగా మీడియాతో పురందేశ్వరి మాట్లాడారు. వరుసగా తొమ్మిది సార్లు బ్జడెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్‌కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. దేశ ఆర్థికాభివృద్ధి కోసం 350 సంస్కరణలను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. దేశాన్ని నాల్గో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి దక్కుతుందని ఉద్ఘాటించారు. పేదరికం నుంచి 25 కోట్ల మందిని బయటకు తీసుకువచ్చారని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టుకు రూ.3 వేల కోట్లకు పైగా కేంద్ర ప్రభుత్వం నిధులిచ్చిందని పురందేశ్వరి వ్యాఖ్యానించారు. 'గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల కోసం రూ.500 కోట్లకుపైగా నిధులు ఇచ్చింది. అమరావతిలో మౌలిక వసతుల కోసం నిధులు కేటాయించింది. పోలవరం, అమరావతికి కలిపి రూ.3800 కోట్ల వరకు నిధులు వచ్చాయి. 16వ ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు రాష్ట్రాలకు నిధులు వస్తున్నాయి. రాష్ట్ర బడ్జెట్‌లోనూ జిల్లాల ప్రస్తావన ఉండదు. కానీ కేంద్ర బ్జడెట్‌లో రాష్ట్రాల వారీగా కాకుండా మంత్రిత్వ శాఖలకు కేటాయింపులు ఉంటాయి. ఆయా రాష్ట్రాలకు చెందిన మంత్రులను దృష్టిలో ఉంచుకుని.. అక్కడి పరిస్థితుల ఆధారంగా ప్రాజెక్టులకు నిధులు కేటాయించిందని పురందేశ్వరి అన్నారు. యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించేలా బ్జడెట్ ఉంది. ప్రపంచ అవసరాలకు సరిపడేలా మన దేశంలో యువత ఉన్నారు.

# బుల్లెట్ ట్రైన్ హబ్‌గా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

మాటలు తాను చెప్పినవి కావని, స్వయంగా ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ ముకుంద్ నరవణెళి తన పుస్తకంలో రాసినవేనని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ తెలిపారు. వాస్తవాలు బయటకు రాకూడనే ఉద్దేశంతోనే ఆ పుస్తక ప్రచురణను కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటోందని ఆరోపించారు. జాతీయ భద్రతకు సంబంధించిన విషయాలు చెబుతాననే భయంతోనే లోక్‌సభలో తన ప్రసంగం మొదట్లోనే అడ్డుకున్నారని చెప్పారు. లోక్‌సభ వాయిదా పడిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, మాజీ ఆర్మీ చీఫ్ పుస్తకం బయటకు వస్తే మన సైన్యాన్ని ప్రభుత్వ నేతలు ఎలా నిరాశపరుస్తున్నరనేది ప్రజలు తెలుసుకుంటారని చెప్పారు.మాజీ ఆర్మీ చీప్ తన దృష్టికోణాన్ని ఎందుకు చెప్పకూడదు? ఆయన ఏమి చెప్పి ఉంటారని ప్రభుత్వం భయపడుతోంది? అని రాహుల్ ప్రశ్నించారు. 'ప్రధాన మంత్రి గురించి, రాజ్‌నాథ్ సింగ్ గురించి పుస్తకంలో స్పష్టంగా రాశారని నేను చెప్పదలచుకున్నాను. ఒక ఆర్టికల్‌లో కూడా ఈ విషయం వచ్చింది. నేను ఆ ఆర్టికల్‌ను ప్రస్తావించాను. దాంతో నన్ను మాట్లాడకుండా అడ్డుకున్నారు. అసలు విషయాలు బయటకు వస్తాయనే భయమే అందుకు కారణం. మాజీ ఆర్మీ చీఫ్ తన పుస్తకంలో ఏమి రాశారో, ఆయనకు రాజ్‌నాథ్ సింగ్, ప్రధాని మోదీ ఏ ఆదేశాలు ఇచ్చారో, వారి మధ్య జరిగిన సంభాషణలు ఏమిటో సభలో చెప్పాలనుకున్నాను. కానీ రెండు,మూడు లైన్లు మాట్లాడగానే నన్ను ప్రసంగించకుండా అడ్డుకున్నారు' అని రాహుల్ తెలిపారు.

# పట్టణాల్లో కాంగ్రెస్‌నే గెలపించండి

(మొదటి పేజీ తరువాయి)

పట్టణ ప్రజలకు న్యాయం జరగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించి, కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మున్సిపల్ శాఖ బాధ్యతలను నిర్వహిస్తూ, పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు , సంక్షేమ పథకాల అమలుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని వివరించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తామని, మున్సిపాలిటీలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..తెలంగాణ నుంచి ఎనిమిది మంది బీజేపీ పార్లమెంట్ సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ, కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులను సాధించడంలో వారు పూర్తిగా విఫలమయ్యారని శ్రీధర్ బాబు విమర్శించారు. ఇంతమంది ఎంపీలు ఉండి కూడా నిధులు రాకపోవడం బాధాకరమని, ఇది రాష్ట్ర ప్రజలకు జరిగిన అవమానమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ బడ్జెట్ తెలంగాణ ప్రజల ఆశలపై నీళ్లు చల్లిందని, పూర్తిగా నిరాశజనకంగా ఉందని ఆయన విమర్శించారు.

## వేలకోట్లు కూడాబెడితే ప్రశ్నించవద్దా

విచారణ తప్పదని సీఎం స్పష్టం చేశారు. రావినారాయణ రెడ్డి స్మారక కార్యక్రమంలో సిఎం మాట్లాడారు. రావి నారాయణరెడ్డి స్ఫూర్తితో తాము పనిచేస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అమరవీరుల స్మారక ట్రస్టు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రావి నారాయణరెడ్డి పురస్కారాన్ని జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి సీఎం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. నిజాం పాలకులకు వ్యతిరేకంగా రావి నారాయణరెడ్డి పోరాటం చేశారు. నాడు ప్రజల కష్టాలు, రాచరిక పోకడలు, అరాచక చర్యలపై పోరాడారు. 500 ఎకరాల భూమిని పేదలకు పంచి ఆదర్శంగా నిలిచారు. స్వేచ్ఛను హరించి, హక్కులకు భంగం కలిగిస్తే తిరుగుబాటు వస్తుంది. ప్రజల తిరుగుబాటు సాయుధ పోరాటంగా మారుతుందని ఆయన చాటి చెప్పారు. 60 ఏళ్లు వచ్చేసరికి రాజకీయ పదవీ విరమణ చేసిన గొప్ప నాయకుడు రావి నారాయణరెడ్డి. ప్రజల నుంచి తిరస్కారం పొందినా.. నేటి నేతలకు పదవీ వ్యామోహం పోవడం లేదు. రావి నారాయణ రెడ్డి నేషనల్ అవార్డు పొందడం ఎంతో గొప్పదిగా భావిస్తానని అవార్డు గ్రహీత జస్టిస్ సుదర్శన్ రెడ్డి అన్నారు. రావి నారాయణ రెడ్డి నిత్య చైతన్య స్ఫూర్తి అని కొనియాడారు. సొంత ఆస్తులను ప్రజలకు పంచిన మహానుభావుడని ప్రశంసించారు.

## ఫోన్ ట్యాపింగ్ దుశ్చర్యలు బయటపడాల్సిందే

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** ఫోన్ ట్యాపింగ్ కేసుపై తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. చట్టం తన పని తాను చేస్తుందని స్పష్టం చేశారు. భార్యాభర్తల సంభాషణలు వినే దుశ్చర్యకు పాల్పడితే విచారణ జరపాలా వద్దా అని ప్రశ్నించారు. తప్పుచేసి మాపైనే అభియోగాలు మోపుతున్నారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డికి ఎవరి మీదా కక్ష సాధింపు ఆలోచన లేదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రాష్ట్రానికి చెడ్డపేరు తెచ్చిందన్నారు. సాధారణంగా ఉగ్రవాదులు, ఆటంకవాదుల ఫోన్లను ట్యాప్ చేస్తారని.. కానీ ఇక్కడ నాయకులు, జడ్జిలు, వ్యాపారవేత్తల ఫోన్లనే ట్యాప్ చేశారని చెప్పారు. ఆధారాలు లభించిన నేపథ్యంలో విచారణ జరుగుతోందని తెలిపారు.ఫోన్ ట్యాపింగ్ ఎవరు చేశారు? ఎందుకు చేశారో.? తేల్చాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. బీజేపీ నేతలు బండి సంజయ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ధర్మపురి అర్వింద్ ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ చేయాలని డిమాండ్ చేశారని ప్రస్తావించారు. వారి కుటుంబ సభ్యులు ఫోన్ ట్యాపింగ్ జరిగిందని బీజేపీ నేతలు చెబుతున్నారన్నారు. ఈ నీచానికి ఎవరు ఒడిగట్టారో విచారణ జరిపిస్తున్నామని తెలిపారు. దుశ్చర్యకు పాల్పడ్డవారికి శిక్ష తప్పదని హెచ్చరించారు.

## కవిత వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందన

కేటీఆర్ మాట్లాడుతున్న మాటలు రాచరికపు పోకడలకు, నియంతృత్వానికి నిదర్శనంగా ఉన్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున ఎవరు నిలబడ్డా... కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కేటీఆర్ అంటున్నారని... మున్సిపల్ ఎన్నికల్లో గుణం చూసి ఓటు వేయాలని చెప్పారు. పని చేసే వాళ్లకు, మంచి అభ్యర్థులకు మాత్రమే ఓటు వేయాలని అన్నారు. చెడ్డ వాళ్లకు ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారా? అని ప్రశ్నించారు. జాగృతి అభ్యర్థులు ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై పోటీ చేస్తారని తెలిపారు. కవిత వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందిస్తూ... కవితపై బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే చర్యలు తీసుకుందని అన్నారు. ఆమె గురించి తాను ప్రత్యేకంగా స్పందించాల్సిన అవసరం లేదని చెప్పారు. రాజకీయాల్లో రోజూ ఎంతో మంది మాట్లాడుతుంటారని... ప్రతి వ్యక్తికి, ప్రతి వ్యాఖ్యకు కౌంటర్ ఇవ్వాల్సిన అవసరం లేదని అన్నారు.

## గ్యారెంటీల పేరుతో ఓట్లు దండుకున్న కాంగ్రెస్

ఈ మేరకు రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై రాంచందర్ రావు నిప్పులు చెరిగారు. సోమవారం హైదరాబాద్‌లోని హోటల్ పీపుల్స్ ప్లాజాలో 'బూటకపు హామీలు - మోసపూరిత వాగ్దానాలు' అంటూ కాంగ్రెస్ అరాచక, అవినీతి పాలనపై తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు ఛార్జ్‌షీట్ విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ బూటకపు హామీలు, మోసపూరిత వాగ్దానాలు, సేవ్ తెలంగాణ, ఓట్ బీజేపీ థీమ్‌తో ఈ ఛార్జ్ షీట్‌ను విడుదల చేశామన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వలేని పరిస్థితుల్లో రేవంత్ ప్రభుత్వం ఉండటం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ఉస్మానియా యూనివర్సిటీకి రూ.1000 కోట్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని.. కానీ నేటికి ఒక్క పైసా కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. ఆరోగ్య శ్రీ పథకం కింద వేల కోట్ల రూపాయిల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలో విద్య, వైద్యం పూర్తిగా కుంటుపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్కటీ సంపూర్తిగా అమలు కాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్దిదారులకు అందుతున్నాయని.. తద్వారా లక్షలాది మంది లబ్ది పొందుతున్నారని వివరించారు. షో పుటప్ తప్ప.. రాష్ట్రంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు లేదంటూ రేవంత్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఓట్ల కలెక్షన్ల కోసమే ఇందిరమ్మ ఇళ్లు అంటూ ఎద్దేవా చేశారు. మున్సిపాలిటీలకు చేసిందేమిటో చెప్పాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన నిలదీశారు. 7 మున్సిపల్ కార్పొరేషన్లలో టాక్సీల పేరు మీద భారీ కుంభకోణం జరుగుతోందని విమర్శించారు. దీనిలో రూ. 250 కోట్లకుపైగా కుంభకోణం జరిగిందని వివరించారు. మున్సిపాలిటీలకు వచ్చే నిధుల్లో ప్రతి పైసా కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్నవేనని గుర్తు చేశారు. రాష్ట్రంలో రహదారులన్నీ అధ్వానంగా మారాయని.. నిత్యం రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది మరణిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో క్రైమ్ విపరీతంగా పెరిగిపోయిందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలం అయిందన్నారు. డ్రగ్స్‌కు కేంద్రంగా తెలంగాణ మారిపోయిందంటూ మండిపడ్డారు.హిందూ దేవాలయాలపై దాడులు పెరుగుతున్నాయన్నారు. చివరకు దేవాలయాల భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మారుతున్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. కమిషన్, కాంట్రాక్ట్, కరప్షన్ ప్రభుత్వమని అభివర్ణించారు. ఇది 40 పర్సెంట్ కమిషన్ ప్రభుత్వమని వ్యంగ్యంగా అన్నారు. తమ ఫోన్లు ట్యాపింగ్ చేసి.. తమపైనే కేసులు పెట్టారని మండిపడ్డారు.

# కులం కాదు..గుణం చూసిఓటేయండి

మంచి అభ్యర్థులు ఏ పార్టీ నుంచి పోటీ చేసినా ఓటు వేయాలని కోరారు. తెలంగాణ జాగృతి తరఫున మంచి అభ్యర్థులు ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై పోటీ చేస్తున్నారని కవిత పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో సోమవారం మీడియాతో కవిత మాట్లాడారు. మాజీ మంత్రి కేటీఆర్ టార్గెట్‌గా విమర్శలు చేశారు. మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఎవరు నిలబడ్డ కారు గుర్తుపై ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారని ప్రస్తావించారు. చెడ్డ వాళ్లకి ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారా అని ప్రశ్నించారు. కేటీఆర్ మాటలు నియంతృత్వం, రాచరికపు పోకడలకు నిదర్శనమని విమర్శించారు. రేవంత్‌రెడ్డితో హరీశ్‌రావు కుమ్మక్కు అయి.. నాటకాలాడుతున్నారని కవిత విమర్శలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో ఫెయిర్‌గా విచారణ జరగాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై కేసీఆర్‌ని సిట్ విచారణకు పిలిచిందని ప్రస్తావించారు. ఈ కేసులో సిట్ విచారణకు పిలిస్తే ఎవరైనా పోక తప్పదని కవిత స్పష్టం చేశారు. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో తెలంగాణకు మోదీ సర్కార్ అన్యాయం చేసిందని కవిత విమర్శలు చేశారు. హైదరాబాద్‌లో వరుసగా అగ్నిప్రమాదాలు జరుగుతున్న ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రశ్నించారు. గంజాయి ముఠా దాడులకు పాల్పడుతున్న కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి హార్వర్డ్ యూనివర్సిటీ ఫీజు సొంతంగా కట్టుకున్నారా..? ప్రభుత్వ సొమ్ముతో కట్టారా అని ప్రశ్నించారు.రేవంత్‌రెడ్డి ఈ విషయంపై ప్రజలకు సమాధానం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ వెళ్లి ఎన్ని ఎంఓయూలు చేసుకున్నారని నిలదీశారు. ఫేక్ కంపెనీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఓయూలు చేసుకుందని ఆక్షేపించారు. కాంగ్రెస్ ఫేక్ ఎంఓయూలపై యువత దృష్టి పెట్టాలని సూచించారు. ఫేక్ ఎంఓయూలపై జాగృతి పోరాటం చేస్తుందని కవిత పేర్కొన్నారు.



# చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక పై దిశా నిర్దేశం

## వీడియో కాన్ఫరెన్స్ లోరాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని






**వనపర్తి ప్రభాత సూర్య ప్రతినిధి:** వనపర్తి జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం పరోక్ష విధానములో నిర్వహించే మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక విషయంలో ఎక్స్ అఫిషియో ల మున్సిపాలిటీ ఎంపిక కొరకు నోటీసులు జారీ చేసి ఆప్షన్ తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని సూచించారు. జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.పరోక్ష విధానం ద్వారా చేసే మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సమయంలో పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, ఎమ్మెల్సీలు, రాజ్య సభ సభ్యులు ఎక్స్ అఫిషియో హోదాలో ఏదో ఒక మున్సిపాలిటీని ఎంచుకొని ఆప్షన్ ఇచ్చుకోవాల్సి ఉంటుందని తెలిపారు. సెక్షన్ 5, 20 ప్రకారం ఎవరైనా ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్సీలు తాము ఎన్నికైన 30 రోజుల్లోపు ఏదో ఒక మున్సిపాలిటీకి ప్రాతినిధ్యం వహించేందుకు ఆప్షన్ ఇచ్చుకొని ఉండాలని, అలా కాకుండా ఇంతవరకు ఆప్షన్ ఇవ్వని పక్షంలో నిబంధన ప్రకారం మున్సిపల్ ఎన్నికలు అయిన 30 రోజుల్లో ఆప్షన్ ను సంబంధిత మున్సిపల్ కమిషనర్ కు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. దీనికొరకు ఫిబ్రవరి, 11 నుండిశ్రీ 14వ తేదీ లోపు నోటీస్ జారి చేసి ప్రజాప్రతినిధుల నుండి ఆప్షన్ తీసుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాకు సంబంధించిన ప్రజాప్రతినిధులకు నిబంధనల ప్రకారం ఫిబ్రవరి, 11 నుండిశ్రీ 14వ తేదీ లోపు నోటీస్ లు జారీ చేసి ఆప్షన్ తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, డిఆర్డీఓ పి.డి. ఉమాదేవి, సి.పి. ఒ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ సమావేశానికి హాజరైన గోపి రజక

## తెలంగాణ నుంచి ఏకైక సంఘంగా టీఆర్ఆర్ఎస్ కు ఆహ్వానం



**హైటెక్ సిటీ, ఫిబ్రవరి 02( ప్రభాత సూర్య):** తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి చేస్తోన్న రాజీలేని పోరాటాలకు జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలనే లక్ష్యంతో టీఆర్ఆర్ఎస్ నిర్వహిస్తున్న ఉద్యమాలు, సేవా కార్యక్రమాలను గుర్తించి నాగపూర్‌లోని ఆర్ఎస్ఎస్ కేంద్ర కార్యాలయం, హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయం నుండి గౌరవపూర్వక ఆహ్వానం అందింది ఈ ఆహ్వానం మేరకు రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక ఆర్ఎస్ఎస్ ప్రతిష్టాత్మక సమావేశానికి హెచ్ఐసిసి నోవాటెల్ హోటల్ , హైటెక్ సిటీ హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రం మొత్తం మీద కేవలం టీఆర్ఆర్ఎస్ సంఘానికి మాత్రమే ఈ ఆహ్వానం దక్కడం గమనార్హం.ఈ సమావేశంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ముఖ్యఅతిథిగా పాల్గొని హిందుత్వం, సామాజిక అసమానతలు, రిజర్వేషన్ల అంశాలపై లోతైన విశ్లేషణ చేశారు. సంఘ్ 100 ఏళ్ల ప్రయాణంలో స్వయం సేవకులు దేశానికి అందిస్తున్న సేవలను ఆయన కొనియాడారు. ఈ వేదిక ద్వారా గోపి రజక మెమోరండం ద్వారా తమ సంఘం చేస్తున్న సామాజిక పోరాటాలను వివరించారు . టీఆర్ఆర్ఎస్ ను గౌరవించి ఆహ్వానించినందుకు ఆర్ఎస్ఎస్ కేంద్ర, రాష్ట్ర విభాగ్ ప్రముఖ్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రజక సామాజిక వర్గ అభ్యున్నతి కోసం విద్యా, ఉద్యోగ రంగాల్లో రావాల్సిన మార్పులపై ఈ సమావేశం ఒక కీలక వేదికగా నిలిచింది.

# మంచితనంతో మానవత్వం, చాటుకున్న సుధాకర్ నాయక్

**తుర్కపల్లి 02 ఫిబ్రవరి ప్రభాత సూర్య:** తుర్కపల్లి మండలంలోని బిల్యానాయక్ తండాకు చెందిన సుధాకర్ నాయక్. స్టేషన్ ఘనపూర్ మండలం, జనగాం జిల్లాకు చెందిన సముద్రాల వెంకటయ్య, మరియు వారి కుటుంబ సభ్యులు,తన కారులో మార్గమధ్యలో ప్రయాణం చేశారు. ప్రయాణానంతరం సుధాకర్ నాయక్, కారులో ఐదు తులాల బంగారం, 70 తులాల వెండి కారులో మర్చిపోయి దిగి వెళ్ళిపోయారు. ఈ విషయం గమనించిన బిల్యానాయక్ తండాకు చెందిన సుధాకర్ నాయక్, సముద్రాల వెంకటయ్య కుటుంబానికి బంగారం,వెండి,తిరిగి ఇచ్చి మానవత్వాన్ని చాటుకున్నాడు. తను చేసిన మంచి పనికి సుశ్రుత గ్రామీణ వైద్య నిపుణులు, నేటి దినపత్రిక సూర్య ,యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్,అంబటి చెన్న కిష్టయ్య,అభినందించి




శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న, ప్రభాత సూర్య రిపోర్టర్ బి. హరిబాబు ప్రజాపతి. వార్డ్ మెంబర్ శ్రీహరి. చాగంటి మహేష్. కొత్త ప్రణయ్ రెడ్డి. మెరుగు అశోక్. సత్యనారాయణ. బాల్ నర్సింహులు పాల్గొన్నారు.

# మిత్రపక్షాల అభ్యర్థులను గెలిపించాలి

## సిపిఎం పార్టీతో బిఆర్ఎస్ పార్టీ పొత్తు కుదిరింది: జూలకంటి

**మిర్యాలగూడ , ఫిబ్రవరి2 :-( ప్రభాత సూర్య):** ఈనెల 11వ తేదీన మిర్యాలగూడ పట్టణ మున్సిపాలిటీకి జరగనున్న కౌన్సిలర్ ఎన్నికల్లో సిపిఎం, బిఆర్ఎస్ మిత్ర పక్షాలకు చెందిన అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన మిత్రపక్షాల కార్యకర్తల సమావేశం లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను మర్చిపోయిందని ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని వారు అన్నారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్న ఉద్దేశంతోటే టిఆర్ఎస్ పార్టీతో సిపిఎం పొత్తు కుదుర్చుకుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ముఠా తగాదాలకు అధికమయ్యాయని వాటి పరిష్కారం కొరకే పాలక యంత్రాంగం పూర్తిగా నివగ్రమైందన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి ఎక్కువ సమయాన్ని ఒకరిపై ఒకరు ఆరోపణ చేసుకోవడానికి సమయాన్ని కేటాయిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఎన్నికల్లో వారి అసమర్థతను ప్రజలకు తెలియజేసే విధంగా కార్యకర్తలు పని చేయాలని కోరారు. మిర్యాలగూడ పట్టణంలో సిపిఎం పార్టీ తరఫున ఆరువాడలో అభ్యర్థులను నిర్ణయించామని మిగిలిన 47 వార్డులో ఇతర పక్షమైన టిఆర్ఎస్ను గెలిపించాలన్నారు. పట్నంలోని పట్టణంలోని మూడవ వార్డు నుండి పద్మను 9వ వార్డు నుండి మల్సూర్ను 17వ వార్డు నుండి మల్లు



మధులతను 15వ వార్డు నుండి కుమారుని 29 నుండి మల్లేష్ ను 41వ వార్డు నుండి అస్సరపుల కు సిపిఎం పార్టీ బీఫామ్ ఇచ్చిందని వీరంతా పోటీలో ఉంటారని ఆయన తెలిపారు. ప్రత్యర్థులు వేసే ఎత్తులకు పైఎత్తులు వేస్తూ ప్రజలకు వారి విధానాలను వివరించాలని కోరారు. సమావేశంలో సమావేశంలో సిపిఎం నాయకులు మల్లేష్ వెంకటేశ్వర్లు గౌతమ్ రెడ్డి మంగారెడ్డి పాండు రవి నాయక్ పరశురాములు జగదీష్ చంద్ర లు పాల్గొన్నారు.



# శాలివాహన నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

## శాలివాహన సంఘం అధ్యక్షుడు. సూర్యవంశం శివ

## యూత్ అధ్యక్షుడు సూర్యవంశం కర్ణ

**పెబ్బేరు. ఫిబ్రవరి 2 ప్రభాత సూర్య :** తెలంగాణ రాష్ట్ర శాలివాహన కుమ్మర సంఘం అధ్యక్షులు నడి కుడి జయంతి రావు పిలుపుమేర కు.పెబ్బేరు మండలం సూగురు గ్రామంలో శాలివాహన కుమ్మర సంఘం పెబ్బేరు గౌరవ సలహాదారుడు సూర్యవంశం పరుశరాముడు. సూర్యవంశం నాగన్న. మండల అధ్యక్షుడు హర్షవర్ధన్. ఆధ్వర్యంలో సోమవారం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు. సూర్యవంశం శేఖర్. ఆంజనేయు లు.అధ్యక్షులు. సూర్యవంశం శివ. ఉపాధ్యక్షులు. సూర్యవంశం. వెంకటస్వామి. రఘు వర్ధన్. ప్రధాన కార్యదర్శి. సూర్యవంశం. ఎల్ల



స్వామి. కోశాధికారి. సూర్యవంశం చంద్రమోహన్. యూత్ అధ్యక్షులు సూర్యవంశం కర్ణ. ఉపాధ్యక్షులు సూర్యవంశం దశరథ. ప్రధాన కార్యదర్శి. సూర్యవంశం. పరంధాములు. కోశాధికారి. సూర్యవంశం ఉదయ్. లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు శివ మాట్లాడుతూ. శాలివాహన కుమ్మర వృత్తులను. ప్రభుత్వం గుర్తిస్తలేదు. కాబట్టి మన కుల బంధువులందరూ ఐక్యతగా ఉండి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మన వృత్తికి సంబంధించిన సామాగ్రి. బీసీ కార్పొరేషన్ లోన్లు. ప్రతి ఒక్కరికి అందేలా పోరాడుతామని. అన్నారు. ఈ కార్యక్రమంలో రాముడు. వెంకటేశ్వర్లు. జనార్ధన్. తిక్కన్న. భరతుడు. వెంకటయ్య. శేఖర్ ఆంజనేయులు. భాస్కర్. వెంకటేష్. మహేష్.. రమేష్. రాజు. రాముడు. తదితర కుల బంధువులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో

# ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి



**వనపర్తి ప్రభాత సూర్య ప్రతినిధి:** మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా వనపర్తి పట్టణంలోని 13, 14, 17 వార్డులలో మార్నింగ్ వాకింగ్ చేసి ప్రచారం నిర్వహించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఈ సందర్భంగా వార్డుల్లోకి వచ్చిన ఎమ్మెల్యేకు స్థానిక ప్రజలు, తిలకం దిద్దుతూ, మంగళ హారతులు ఇస్తూ, డప్పు వాయిద్యాల మధ్యన, పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులతో కలిసి ఇంటిఇంటికి ప్రచారం సాగించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఆయన ముందుకు సాగారు. వనపర్తి పట్టణం ఎంతో అభివృద్ధి చెందిందని, నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన లాంటి అనేక సంక్షేమ పథకాలు చేపట్టి నిరుపేద ప్రజలకు వెన్నుదన్నుగా నిలుస్తోందన్నారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు 6 గారంటీలను అమలు చేస్తూ ప్రతి ఇంటికి సంక్షేమాన్ని దగ్గర చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని వివరించారు.హస్తం గుర్తుపై ఓటేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అఖండమెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో ఆయా వార్డు అభ్యర్థులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మొగుదాల నరసింహ గౌడ్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 02(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన మొగుదాల నరసింహ గౌడ్ అకస్మికంగా మృతి చెందాడు. వారి మరణ వార్త తెలుసుకొని వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, వార్డ్ మెంబర్లు బల్గూరి శివ, పందుల యాదగిరి గౌడ్,కాంగ్రెస్



నాయకులు మారగొని శంకర్ గౌడ్, బద్దుల మురళి యాదవ్,కొమిశెట్టి ప్రవీణ్, కొండ్రెడ్డి యాదయ్య, బాకారం గణేష్, గవ్వల నరసింహ,గార్లపాటి వెంకటేష్, గొల్లూరి బిక్షమయ్య,కొమిశెట్టి దేవేందర్, పెద్దగొని వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## అంబటి రాంబాబు వ్యాఖ్యలను ఖండించిన తెలుగుదేశం నాయకులు

### నాగర్ కర్నూల్ పార్లమెంట్ టిడిపి కన్వీనర్ బి రాములు

**వనపర్తి ప్రభాత సూర్య ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అంబటి రాంబాబు మాట్లాడిన మాటలు ఖండిస్తున్నామని నాగర్ కర్నూల్ పార్లమెంట్ కన్వీనర్ బి రాములు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని టిడిపి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... రెండు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ విలువలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్ పార్టీలు పూర్తిగా భ్రష్టు పట్టిస్తున్నాయని విమర్శించారు. గతంలో రాజకీయ విమర్శలు ఎంతో హుందాతనంగా ఉండేవని, ఆంధ్రప్రదేశ్లో జగన్ మోహన్ రెడ్డి తెలంగాణలో కెసిఆర్ అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత పొలిటికల్ అంటేనే బూతుల పురాణంగా మార్చేశారని మండిపడ్డారు. నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తికి కనీసం తన వయసుకు కూడా మర్యాద ఇవ్వకుండా అంబటి రాంబాబు మాట్లాడిన మాటలు ప్రతి ఒక్కరిని తలదించుకునేలా చేశాయని తెలిపారు. ఆంధ్రాలో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలో ఏదైనా పొరపాటు ఉంటే చట్టపరంగా న్యాయం కోసం పోరాడాలేకానీ, బూతులు మాట్లాడడం సభ్య సమాజంలో సరైనది కాదన్నారు. అటు వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు, ఇటు టిఆర్ఎస్ నాయకులు వారు బూతులు మాట్లాడితే నీతి మాటలుగా, ఇతరులు మాట్లాడితే తప్పు చేసినట్లుగా వక్రీకరించడంలో వారికి వారే సాటి అని అన్నారు. రెండు రాష్ట్రాల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఘోర పరాభవం జరిగినప్పటికీ వారి ప్రవర్తనలో మార్పు మాత్రం కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. అంబటి రాంబాబు మాటలకు నిరసనగా తెలుగుదేశం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నేడు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలిపి దిష్టిబొమ్మ దహనం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని టిడిపి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎండి దస్తగిరి, షాకీర్ హుస్సేన్, కాగితాల లక్ష్మయ్య, ఆవుల శ్రీను, హోటల్ బలరాం, మేదరి బాలయ్య, డి బాలరాజు, గిరి, కొత్తగొల్ల శంకర్, అప్పుయిపల్లి బాలయ్య, గంధం కృష్ణయ్య, రాజు మేస్త్రి, శివ చారి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులకు శంకుస్థాపన చేస్తున,సర్పంచ్ తునికి లక్ష్మీరాంరెడ్డి: ఉప సర్పంచ్ తాటికొండ నర్సింహులు యాదవ్



**తుర్కపల్లి ఫిబ్రవరి 2 ప్రభాత సూర్య:** తుర్కపల్లి మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన,ఎంజీ బండల్ లో ఈ రోజు ఉదయం ఉపాధిహామీ పనులకు శంకుస్థాపన చేయటం జరిగింది, దీనికి గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తంచేశారు కాలీ సమయంలో తమకి ఉపాధి కల్పించిన సర్పంచ్ తునికి లక్ష్మీరాంరెడ్డికి,ఉప సర్పంచి తాటికొండ నర్సింహులు యాదవ్ కి ధన్యవాదాలు తెలియజేసారు.ఈ కార్యక్రమలో పాల్గొన్న గ్రామ పంచాయతీ సెక్రెటరీ రామునాయక్,వార్డుమెంబర్ లింగాల కనకయ్య,అనురాధ,నాగరాజు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ పురపాలక ఎన్నికలలో కలిసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు 48 వార్డులలో విజయ జెండా ఎగరేస్తాం



**మిర్యాలగూడ ఫిబ్రవరి 2:- (ప్రభాత సూర్య) :** మునిసిపల్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ లో నేతల కయ్యంకు తెర పడింది. 48 వార్డులలో కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలని నిర్ణయించారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులతో మున్సిపల్ ఎన్నికలపై నిర్వహించిన సమీక్ష, పోటీ చేసే అభ్యర్థుల సమావేశంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్రెడ్డి, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్, మాజీ చైర్మన్ తిరునగర్ భార్గవ్ ల ఆధ్వర్యంలో 48 వార్డులను గెలిపించుకొని మిర్యాలగూడ గడ్డపైన కాంగ్రెస్ పార్టీ జెండాని ఎగురవేయాలన్నారు.



# ఉపాధికి ఉరేసిన మోడీ ప్రభుత్వం

### చట్టంలో ఉన్న హక్కులు పోయి కేంద్రం దయాదక్షిణాలపై ఆధారపడవలసి వచ్చే

### ఇప్పటికైనా నూతన చట్టాన్ని రద్దుచేసి పాత నరేగా చట్టాన్ని కొనసాగించాలి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ



**భువనగిరి, ఫిబ్రవరి 02(ప్రభాత సూర్య):** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పోరేట్ శక్తుల, గ్రామీణ ధనిక వర్గాల ప్రయోజనాల కోసం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి ఉరేసి, ప్రజల హక్కుగా ఉన్న పనిని వారి దయాదాక్షిణ్యాలపై ఆధారపడే విధంగా విబి-జి రామ్ జి చట్టాన్ని తెచ్చారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ విమర్శించారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం పాత నరేగా చట్టాన్ని కొనసాగించాలని వారు డిమాండ్ చేసినారు. సోమవారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో జి రామ్ జి చట్టాన్ని రద్దుచేసి, మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని కోరుతూ ఉపాధి హామీ కార్మికులతో కలిసి " నిరసన" కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ భారతంలో కుల, మత, లింగ బేదం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు వారి జీవన హక్కులను బలోపేతం చేయడానికి వామపక్ష పార్టీల ఒత్తిడి మేరకు 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యూపీఏ వన్ ప్రభుత్వం తీసుకొచ్చిందని తెలిపారు. ఈ చట్టం ద్వారా కోట్లాదిమంది కూలీలకు స్వ గ్రామంలోని ఉపాధి లభించిందని ఆకలి బాధలు, వలసలు తగ్గాయని ప్రజలకు కొనుగోలు శక్తి పెరిగిందని, మహిళల ఆర్థిక గౌరవాన్ని బలోపేతం చేసిందని అన్నారు. 2008లో ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం వచ్చినప్పటికీ దాని ప్రభావం గ్రామీణ భారతంపై పెద్దగా పడలేదని కరువుల్లోనూ, కరోనా సమయంలోను గ్రామీణ ప్రజలను ఉపాధి హామీ చట్టము ఆదుకుందని తెలిపారు. అలాంటి చట్టానికి మోడీ సర్కారు 10 ఏళ్లుగా తూట్లుపొడుస్తూ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్రలో భాగంగా జి రామ్ జి చట్టాన్ని తెచ్చారని అన్నారు. 40 శాతం నిధులు రాష్ట్రాలు భరించాలని నిబంధన మోడీ సర్కార్ తీసుకొచ్చిందని, 40 శాతం రాష్ట్రాలు ఖర్చు పెడితేనే 60% నిధులు కేంద్రం బరిస్తుందని మెలిక పెట్టానని విమర్శించారు. 125 రోజులకు ఉపాధి పనిని పెంచామని చెప్తున్న మోడీ ప్రభుత్వం దీనిని అమలు చేయాలంటే బడ్జెట్లో రూ.3 లక్షల కోట్లు కేటాయించవలసి ఉండగా కేవలం రూ. 95 వేల కోట్లకే పరిమితం చేసిందని విమర్శించారు. వీరు కేటాయించిన నిధులు పాత అప్పులకు కూడా సరిపోవని అన్నారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం నూతన విబి - జి రామ్ జి చట్టాన్ని రద్దు చేసి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005 ను కొనసాగించాలని నర్సింహ డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ, మండల అధ్యక్షులు బొల్లెపల్లి కిషన్, మండల నాయకులు ఏదునూరు వెంకటేష్ తో పాటు గ్రామానికి సంబంధించిన కడారి కృష్ణ , మైలారం శివ, ఎండి. రఫీక్, తూముకుంట వెంకటేష్, పన్నాల నరేందర్ రెడ్డి, బొల్లెపల్లి రమ్య, బొల్లెపల్లి సోనీ, బొల్లెపల్లి కల్పన, బొల్లెపల్లి అనిత, జనగాం సుమలత, ఏదునూరి సోనీ, మావురం భారతమ్మ, గోసన విజయ తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీపరులను గెలిపించండి: మాజీ ఎమ్మెల్యే జూలకంటి, బిఆర్ఎస్ నేత సిద్ధార్థ





**మిర్యాలగూడ ఫిబ్రవరి 2:-( ప్రభాత సూర్య):** ఈనెల 11న జరిగే మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికల్లో నిజాయితీపరులైన సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ అన్నారు. సోమవారం స్థానిక 29వ వార్డులో సిపిఎం అభ్యర్థి డబ్బు కారు మల్లేష్ ను గెలిపించాలని జరిగిన బహిరంగ సభలో ఆయన కోరారు. సిపిఎం పార్టీ నిజాయితీపరులను ఎప్పుడైనా అలాంటి వ్యక్తులు మున్సిపల్ కౌన్సిల్లో ఉంటే ప్రజా సమస్యలను పరిష్కరించడం వీలుంటుందని అన్నారు. రాష్ట్రంలో అధికారులను కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను పూర్తిగా విస్మరించిందని పైగా ప్రజలపై భారాలను మోపేందుకు సమాయత్తమవుతుందన్నారు. సోమ భావన సంఘ సభ్యులను కోటీశ్వరులు చేస్తామని వాగ్దానం చేసి వారిని కూటికి లేకుండా చేశానన్నారు. ప్రతి మహిళకు 2500రూపాయల పెన్షన్ ఇస్తామన్న మాట నీటి పాలయిందన్నారు. మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో విఫలం విఫలమైందని విమర్శించారు. బిఆర్ఎస్ నాయకులు నల్లమోతు సిధార్ధ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో ఎన్నికైన కాంగ్రెస్ నాయకులు ఇప్పటివరకు ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదని విమర్శించారు. తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి తప్ప ఇంతవరకు ఏది లేదని తెలిపారు.

**విజయోత్సవాన్ని తలపించిన మల్లేష్ ప్రదర్శన ...**

సోమవారం నాడు స్థానిక 29వ వార్డు నుండి కౌన్సిలర్గా పోటీ చేస్తున్న సిపిఎం నాయకులు డబ్బికారు మల్లేష్ ను గెలిపించాలని జరిగిన ప్రదర్శన విజయోత్సవాన్ని తలపించింది. వార్డులోని ఇంటింటికి తిరిగి ప్రచారాన్ని నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో ఆయనకు స్వాగతం పలికారు. మహిళలు ఎక్కువ మంది మైనార్టీలు అధికంగా ముస్లిం మహిళలు అధికంగా పాల్గొన్నారు. వార్డులో ప్రతి ఒక్కరు మల్లేష్ కు ఆయన వెంట ఉన్న మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు సిద్ధార్థకు ఘనంగా స్వాగతం పలికారు. ప్రదర్శనలో సిపిఎం నాయకులు వెంకటేశ్వర్లు, లింగయ్య, బీబమ్మ, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఓటరు స్లిప్పుల పంపిణీకి రాజకీయ పార్టీలు సహకరించాలి




**మిర్యాలగూడ జనవరి 2:- (ప్రభాత సూర్య):** రెండవ సాధారణ ఎన్నికలు -2026 భాగంగా ఓటర్ స్లిప్పుల పంపిణికి రాజకీయ పార్టీలు సహకరించాలని మునిసిపల్ కమీషనర్, సహాయ ఎన్నికల అధికారి జి.శ్రీనివాస్ కోరారు. సోమవారం మునిసిపల్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఎల్ఓల ద్వారా ఓటర్ స్లిప్పులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు.ఓటర్ స్లిప్పులను రాజకీయ నాయకులు కూడా బల్క్గా పంపిణీ చేస్తున్న అది నేరంగా పరిగణింప పడుతుందని తెలిపారు. ఓటర్ స్లిప్పులను జిరాక్స్ కాపీల కింద తీసి పంపిణీ చేయడం కూడా నేరమే అన్నారు. కావాలనుకుంటే టిఎస్సి ద్వారా ఫోటో లేని ఓటర్స్ స్లిప్పులను డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. డి.ఆర్.సి సెంటర్ మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మిర్యాలగూడ మండలం అవంతిపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాముల్లో ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. పంపిణీకి పోలింగ్కు మూడు రోజుల ముందే పూర్తి కావాలని కమిషనర్ అన్నారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ బాలు, జి.కోటయ్య రాజకీయం పార్టీల నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి డబ్బికార్ మల్లేష్, ఇలియాస్, ప్రవీణ్ కుమార్, నోడల్ ఆఫీసర్ బక్కయ్య, మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్లు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సతీష్ పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక
# లేబర్ కోడ్ ను వెంటనే రద్దు చేయాలి

**లేబర్ కోడ్స్ వల్ల లాభపడేది కేవలం కార్పొరేట్ సంస్థలే**

**లేబర్ కోడ్స్ రద్దయ్యే వరకు పోరాటం ఆగదు**

**ఈ నెల 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి**

**పిలుపునిచ్చిన డివైఎఫ్ఐ జిల్లా నాయకులు చైతన్య రెడ్డి**



**బాలానగర్, ఫిబ్రవరి 02 (ప్రభాత సూర్య) :** కార్పొరేట్ శక్తులకు మేలు చేసేలా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక 'లేబర్ కోడ్స్'ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, సీఐటీయూ తదితర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఈ నెల 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు, రైతులు, యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) మేడ్చల్ జిల్లా కమిటి పిలుపునిచ్చింది. ఈ సమ్మెకు మద్దతుగా సోమవారం జిల్లా నాయకులు చైతన్య రెడ్డి పత్రికా ప్రకటన విడుదల చేసారు. లేబర్ కోడ్స్ అమలులోకి వస్తే దేశం మళ్లీ బానిస వ్యవస్థ వైపు నడుస్తుందని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ఈ చట్టాల ద్వారా యాజమాన్యానికి కార్మికులను ఇష్టానుసారంగా నియమించుకునే, తొలగించే అధికారం లభిస్తుందని, ఫలితంగా శాశ్వత ఉద్యోగాలు తగ్గి కాంట్రాక్ట్, క్యాజువల్ ఉద్యోగాలు పెరిగే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. దీంతో కోట్లాది కార్మికులు ఉద్యోగ భద్రత కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేసింది. కొత్త చట్టాల ప్రకారం రోజుకు 8 గంటల బదులు 12 గంటల వరకు పని చేయించే అవకాశాన్ని కల్పించడం కార్మికుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని, అదనపు పని చేసినా సరైన ఓవర్ టైమ్ వేతనం ఉండదని విమర్శించారు. ఇది కార్మికుల కుటుంబ జీవితం, సామాజిక జీవనాన్ని కూడా దెబ్బతీస్తుందని పేర్కొంది. ట్రేడ్ యూనియన్ల హక్కులను హరిస్తూ, సమ్మె చేయాలంటే ముందస్తు అనుమతులు, నోటీసులు తప్పనిసరి చేయడం ద్వారా సంఘటిత పోరాటాలను అణిచివేయాలనే కుట్ర ఈ చట్టాల్లో స్పష్టంగా కనిపిస్తోందని ఆరోపించింది. అలాగే ఈఎస్ఐ, పీఎఫ్, గ్రాట్యుటీ వంటి సామాజిక భద్రతా పథకాలు బలహీనపడతాయని, ముఖ్యంగా అసంఘటిత రంగంలో పనిచేసే కోట్లాది కార్మికులు ఎలాంటి రక్షణ లేకుండా మిగిలిపోతారని తెలిపింది. లేబర్ కోడ్స్ వల్ల లాభపడేది కేవలం కార్పొరేట్ సంస్థలేనని, నష్టపోయేది దేశ సంపదను సృష్టించే కార్మిక వర్గమేనని స్పష్టం చేసింది. కార్మికులను హక్కుల్లేని యంత్రాల్లా మార్చడమే ఈ చట్టాల అసలు ఉద్దేశమని విమర్శించారు. ఇది కేవలం కార్మికుల సమస్య మాత్రమే కాదని, ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడిగా భావించాలని, లేబర్ కోడ్స్ రద్దయ్యే వరకు పోరాటం ఆగదని ప్రకటిస్తూ ఈ నెల 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఆయన కార్మికులు, యువత, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.




## బిఎల్వోలు ఓటర్ స్లిప్పులను ఇంటింటికి తిరిగి పంపిణీ చేయాలి




**మిర్యాలగూడ ఫిబ్రవరి 2:- (ప్రభాత సూర్య):** ఓటర్ స్లిప్పులు జాగ్రత్తగా పంపిణి చేయాలని మునిసిపల్ కమీషనర్, సహాయ ఎన్నికల అధికారి జి. శ్రీనివాస్ కోరారు. రెండవ మునిసిపల్ సాధారణ ఎన్నికలు -2026 కు సంబంధించి సోమవారం మిర్యాలగూడ మున్సిపాలిటీ సమావేశం మందిరంలో బూత్ లెవెల్ ఆఫీసర్(బిఎల్ఓ)ల సమావేశంలో కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగతంగా ఇంటింటికి తిరిగి ఓటర్స్ స్లిప్పులను పంచాలన్నారు. అవి కూడ ఆఫీస్ అవర్స్ లో సాయంత్రం ఐదు గంటల వరకే పంచాలన్నారు. ఈనెల 7 వరకు మొత్తం ఓటర్ స్లిప్పులను పంపిణీ చేయాలన్నారు. ఫీల్డ్ మీదికి పోయినప్పుడు మెప్మా ఆర్పిల, వార్డ్ ఆఫీసర్ సహాయము తీసుకోవాలన్నారు. అదేవిధంగా బల్కుగా ఏ రాజకీయ నాయకునికి గాని ఎవరికి గాని ఓటర్ స్లిప్పులను పంచవద్దన్నారు. వార్డులో ఎవరైనా చనిపోయినట్లు ఉంటే డాటాను తీసుకొచ్చి మునిసిపల్ వార్డు ఆఫీసర్లకు ఇవ్వాలన్నారు. బిఎల్ఓలతో సమగ్ర కుటుంబ సర్వే చెయించారని డబ్బులు ఇవ్వలేదని, స్లిప్పుల పంపిణి కైనా డబ్బులు ఇవ్వాలని అంగన్వాడీ టీచర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొందు పార్వతి కోరగా చెల్లిస్తామని కమీషనర్ పేర్కొన్నారు. సమావేశంలో మాస్టర్ ట్రైనర్స్ బాలు, జి.కోటయ్య మెప్మా టిఎంసి నోడల్ ఆఫీసర్ బక్కయ్య సి ఓ లు శ్రీనివాస్ వెంకటేశ్వర్లు ,సతీషు ఝాన్సీ ,జానీ తదితరులు పాల్గొన్నారు.



## సంగారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**హెల్ప్ డెస్క్ ఫోన్ నంబర్ : 81253 52721**

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 02:** జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులను స్వీకరించేందుకు సంగారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు, సందేహాల నివృత్తి కోసం హెల్ప్ డెస్క్ ఫోన్ నంబర్ 81253 52721 కు కాల్ చేసి ఫిర్యాదులు చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ హెల్ప్ డెస్క్ మున్సిపల్ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రభుత్వ సెలవు రోజులతో సహా 24 గంటలు, మూడు షిఫ్టులలో సిబ్బంది విధులు నిర్వహిస్తూ నిరంతరంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. హెల్ప్ డెస్క్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును వెంటనే నమోదు చేసి పరిశీలించి,ఎన్నికల నిబంధనలు మరియు మార్గదర్శకాల మేరకు సంబంధిత అధికారులతో సమన్వయం చేసి తక్షణ చర్యలు తీసుకునేలా ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు.

# యువత మేలుకో మత్తుకు బానిస కావద్దు

**సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి**




**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 02(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సర్వేజనా సుఖినోభవంతు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మద్యపానశీ, ధూమపానం నిషేధం, ప్రతి ఒక్కరూ ఆరోగ్యం కాపాడుకోవడానికి ఆధ్యాత్మిక యోగ ధ్యానం అలవర్చుకోవాలని ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలని యువత మత్తుకు బానిస కాకుండా ఉండాలని అవగాహన కల్పించడం కోసం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి.సర్వేజన సుఖినోభవంతు ఫౌండేషన్ చైర్మన్ సోమ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ యువత మేలుకో - మత్తుకు బానిస కావద్దు మద్యం మత్తులో నీ బతుకును ఆగం చేసుకోవద్దు - నీ కుటుంబ సుఖశాంతులను దూరం చేసుకోవద్దు. మత్తు కాదు... నీ ఆరోగ్యమే ముఖ్యం. యోగ--ధ్యానంతో జీవితాన్ని మెరుగుపరుచుకోవలని అన్నారు. ప్రాచీన శివాలయం నుండి ర్యాలీగా నారాయణపూర్ పురవీధుల గుండా ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దేశిడి నరేందర్ రెడ్డి,ప్రభావతి కొండ్రెడ్డి నరసింహ, వార్డు మెంబర్లు బల్గూరి శివ, మారగోని శంకర్ గౌడ్, చిలువేరు సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు డా.పులిపాటి నగర్ వెల్ఫేర్ అసోషియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవం






**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి ):** ఖమ్మం నగరం మమత హాస్పిటల్ సమీపంలోని డా. పులిపాటి నగర్ వెల్ఫేర్ అసోషియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవం సాయంత్రం 5:30 గంటలకు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సంక్రాంతి పండుగ రోజున జరిగిన రంగోలి పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధాన కార్యక్రమం.పులిపాటి టవర్స్ లో మినీ ఏసీ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం ఓపెన్ జిమ్ చిల్డ్రన్స్ పార్కు వాకింగ్ ట్రాక్ ప్రారంభోత్సవం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి తుమ్మల తనయుడు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తుమ్మల యుగంధర్ విశిష్ట అతిథులుగా ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు కొల్లు నీరజ, తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు ఆత్మీయ అతిథులుగా ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ఖమ్మం డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా హాజరుకానున్నట్లు తెలిపారు.

## సీఎం కప్ మునిసిపాలిటీ స్థాయి క్రీడలను ప్రారంభించిన డి.ఎస్.పి రాజశేఖర్ రాజు



**మిర్యాలగూడ ఫిబ్రవరి 2:- (ప్రభాత సూర్య):** మున్సిపలిటి స్థాయి సీఎం కప్ ఆటల పోటీలను మిర్యాలగూడ డి ఎస్పీ కె.రాజశేఖర్ రాజు సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో ప్రతిభ భవిష్యత్తు బంగారుమయమౌతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం.శేషగిరి శర్మ, ఎంపిఓ మాతంగి రమేష్, మండల విద్యాధికారి ధర్మానాయక్ పాల్గొన్నారు. రాజారత్నం, రామకృష్ణారెడ్డి, సైదులు, శ్రీనివాస్ రెడ్డి వెంకటయ్య షాహిద్, అనిల్ ,కిరణ్, శోభారాణి మనోహరి, అరుణ శ్రీలేఖ, పిఇటిలు ఇందిర, వినోద పీడీలు ఆటలపోటీలు నిర్వహించారు.





# ఇంద్రేషం లో ఆగని అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలు

**టౌన్ ప్లానింగ్ అధికారి అక్రమ బహుళ అంతస్తులకు అండ దండ లు.**

**టౌన్ పనింగ్ విశాల్ కి బిల్డర్ల నుంచి ముడుపులు గట్టిగానే అందుతున్నట్టు, గుసగుసలు.**



పటాన్చెరు ఫిబ్రవరి 2 ప్రభాత సూర్య: మండలం లోని ఇంద్రేషం లోని, పి. ఎన్. ఆర్. వెంచర్ లో నవ్య వెంచర్లలో మరియు ఇంద్రేశం మున్సిపల్ పరిధిలో అక్రమ బహుళ అంతస్తులు జోరుగా కొనసాగుతున్నాయి. ఇంద్రేశం గ్రామపంచాయతీ నుండి మున్సిపల్ కు మారి దాదాపు సంవత్సరకాలం కావస్తున్నప్పటికీ ఈ అక్రమ బహుళ అంతస్తులు జోరుగానే కొనసాగుతున్నాయి. దీనికి కారణం మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యమా లేక అధికారులకు అందుతున్న ముడుపుల అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. స్థానికంగా ఈ అక్రమబహుళ అంతస్తులపై ఎన్నో ఫిర్యాదులు వచ్చినప్పటికీ మున్సిపల్ అధికారులు పట్టీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. మరియు పత్రికా ముఖంగా ఈ అక్రమ బహుళ అంతస్థులపై ఎన్నో వార్తా కథనాలు వచ్చినప్పటికీ మున్సిపల్ అధికారులు మరియు టౌన్ ప్లానింగ్ సెక్షన్ నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారుల అండదండలు చూసుకుని బిల్డర్లు రెచ్చిపోయి అక్రమ బహుళ అంతస్తులు నిర్మిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు ఈ అక్రమ బహుళ అంతస్తులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# మిర్యాలగూడ మున్సిపాలిటీ 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నూకల కవిత వేణుగోపాల్ రెడ్డి ఇంటింటి ప్రచారం



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 2 :-( ప్రభాత సూర్య):** మిర్యాలగూడ మున్సి హౌసింగ్ బోర్డ్ విద్యానగర్ 17వ వార్డు 3 వ రోజు డోర్ టు డోర్ ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నూకుల కవిత వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 11 తారీఖు నా జరిగే ఎలక్షన్లలో హస్తం గుర్తుపై ఓటేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే సహకారంతో వార్డులో ఉన్న సమస్యలన్నీ గెలిచిన పక్షం రోజుల్లో పరిష్కరిస్తాన్ని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇల్లు ,రుణమాఫీ , రైతు లకు వరి బోనసు, శ్రీనిధి రుణాలు, మహిళా లకు ఉచిత బస్సు ప్రయాణం పథకాలు తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడెల్లి తిరుపతిరెడ్డి,దాసరి బీమేష్ ,మన్నె కృష్ణమూర్తి, కృష్ణ కిషోర్ రెడ్డి, సర్పంచ్ సుజాత రవి నాయక్, ఇంజం లచ్చిరెడ్డి, దానవత్ కిషన్ నాయక్ , రఫి ,పద్మ శేఖర్ రెడ్డి ,సరిత రెడ్డి ,దొంగరి స్వాతి రెడ్డి, వంశీ ,చారి ,గుడిపాటి కృష్ణ రామ్ లింగ్యా ,వెంకట్ రెడ్డి రామ్ రెడ్డి, మహిళా నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వార్డ్ మెంబర్ కనకరాజు యాదవ్ పుట్టినరోజు వేడుకలు



వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ లక్ష్మీరాంరెడ్డి,ఉప సర్పంచ్ తాటికొండ నర్సింహులు యాదవ్,మాజీ ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్,మాజీ సర్పంచ్ జక్కుల వెంకటేష్ యాదవ్ తుర్కపల్లి ఫిబ్రవరి 2 ప్రభాత సూర్య:తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో 5 వ వార్డు మెంబర్ ఎయ్యముల కనకరాజు యాదవ్ చిన్న వయసులోనే వార్డ్ మెంబర్ అయ్యాడు,తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు,అదే మంచితనం ఈ రోజు ఇంత మంది ప్రేమ ,అప్యాయతలు,ఆధరణ,లభించింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న,కనుగంటి భాస్కర్ యాదవ్,వార్డుమెంబర్ మన్నె మహేష్,వార్డుమెంబర్ దండ్ల మహేష్ ,రమేష్ కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు, మాజీ ఉపసర్పంచ్ పాండు యాదవ్,జి.కనకరాజు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖఅధ్యక్షుడు.కనుగంటి భాను యాదవ్,ప్రకాష్ యాదవ్,హరిబాబు ప్రజాపతి, బి.సాయి,బి.భాను ప్రసాద్,బి .హేమంత్,శ్రవణ్,శివ,గ్రామ యువకులు,తదితరులు పాల్గొన్నారు

# 35 వ డివిజన్ లో ఇంటింటికి ప్రచారం

## బిజెపి పార్టీ అభ్యర్థి మిరియాల నాగమణి వెంకటేశం



**నల్గొండ ప్రభాత సూర్య :** నరేంద్ర మోడీ, సహకారంతో నల్గొండ కార్పొరేషన్ 35 డివిజన్ని మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని మిరియాల నాగమణి వెంకటేశం అన్నారు అన్నారు. సోమవారం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ 35 డివిజన్ బిజెపి పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి మిరియాల నాగమణి వెంకటేశం లను అభ్యర్థి గెలిపించాలని కోరుతూ పార్టీ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. బిజెపి పార్టీ సంక్షేమ పథకాలు వివరిస్తూ, వీధిలైట్ల ఏర్పాటు, సిసి రోడ్లు నిర్మాణం, మురికి కాలువల నిర్మాణం, పారిశుద్ధ్యం ఇవన్నీ కేంద్ర ప్రభుత్వ సహకారంతో సాధ్యపడుతుందని 35 వార్డుని ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దుతానని ఇంటింటికి ప్రచారం చేశారు. ఈనెల 11న జరిగే కార్పొరేషన్ ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో35 డివిజన్ లో బిజెపి పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించి బిజెపి పార్టీకి మరింత బలం ఇవ్వాలని కోరారు. ఈ ప్రచారంలో తారకరామా, శ్యామ్, పవన్, లక్ష్మి, నర్సింగ్, పద్మా, చంద్రకళ, సంధ్య, కాలనీవాసులు, బిజెపి పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యల సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత నివ్వాలి.....

## జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య .. ప్రజావాణి కి 16 అర్జీలు





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 02:** ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులకు సూచించారు. కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అడిషనల్ కలెక్టర్లు మాధురి, పాండు లతో కలిసి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీదారులు భూ సమస్యలు, ఆసరా పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు,తదితర అంశాలతో పాటు పంచాయతీరాజ్ ఇంజనిరింగ్, విద్యుత్, వ్యవసాయ, విద్య, వైద్య ఆరోగ్య, ఎక్సైజ్, డి డబ్ల్యు ఓ, డి సి ఎస్ ఓ, పశు సంవర్ధక, శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను కలెక్టర్ కు అందజేశారు. ఆయా వినతులను పరిశీలించి త్వరిత గతిన పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి లో 16 అర్జీలు అందాయని తెలిపారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి అర్జీ దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మాధురి, పాండు,వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, కలెక్టరేట్ ఏ ఓ, ప్రజలు, పాల్గొన్నారు.


# సర్వే భవంతు సుఖినోభవంతు ఫౌండేషన్ ఆధ్వర్యంలో డ్రగ్స్, మద్యపానాన్ని నిషేధించాలని ర్యాలీ





**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 02( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సర్వే భవంతు సుఖినోభవంతు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మద్యపానాన్ని నిషేధించాలని యువత డ్రగ్స్ కు అలవాటు పడకుండా సన్మార్గంలో యోగా ధ్యానం ఆధ్యాత్మిక వైపు వెళ్లాలని కోరుతూ స్థానిక మండల కేంద్రంలో ర్యాలీని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి మాజీ సర్పంచ్ దేశ నరేందర్ రెడ్డి కొండేటి నరసింహ ప్రభావతి పతంజలి యోగ సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పాలకూర పాశీడు గ్రామ వార్డు సభ్యులు వనజ శివ, చిలీవేరు రమాదేవి శంకర్ యోగా శిక్షకులు చిలువేరు సైదులు సాత్విక్ పాపయ్య లతో కలిసి ర్యాలీ నిర్వహించడం జరిగినది. స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి మాట్లాడుతూ యువత మేలుకో మత్తుకు బానిస కావద్దు మద్యం మత్తులో నీ బతుకును ఆగం చేసుకోవద్దు నీ కుటుంబ సుఖశాంతులను దూరం చేసుకోవద్దు మత్తు కాదు... నీ ఆరోగ్యమే ముఖ్యం. యోగ--ధ్యానంతో జీవితాన్ని మెరుగుపరుచుకో. రోజూ మద్యం సేవించడం వలన శరీర ఆరోగ్యం క్షీణిస్తుంది, కుటుంబాల ఆర్థిక స్థితి చిన్నాభిన్నం అవుతుంది. మద్యం మత్తులో వ్యక్తి రోజువారీ పనులు చేయలేకపోతాడు. గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యత కారణంగా పగలు--రాత్రి తేడా లేకుండా మద్యం సేవించడం వల్ల పనిదినాలు కోల్పోతున్నారు. దానికి తోడు ప్రభుత్వం కూడా ఎక్కువగా మద్యం షాపులు ఏర్పాటు చేయడం వలన వేళాపాలా లేకుండా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. పగటి పూటే మద్యం సేవించే వారు పెరిగి పనులు చేయలేకపోతున్నారు. దేశంలో ఉత్పత్తి చేయగలిగే వస్తువులు తగ్గుతున్నాయి. చివరికి దేశ ఆర్థిక పరిస్థితి కూడా దారుణంగా దెబ్బతింటుంది. ఈ నేపథ్యంలో యువత ఉపాధి కోసం విదేశాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. దేశం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి చెందిన దేశాలు ఒకనాడు మద్యనిషేధాన్ని కఠినంగా అమలు చేసి, ఒక తరాన్ని పూర్తిగా మద్యానికి దూరంగా ఉంచాయి. అందుకే అక్కడ పని సంస్కృతి బలపడింది. అక్కడ ప్రజలు వారంలో కష్టపడి పనిచేసి, వారాంతంలో మాత్రమే మద్యం సేవించే పరిమితి విధానం పాటిస్తారు. భారత రాజ్యాంగం మద్యం గురించి ఏం చెబుతుంది ? ఆర్టికల్ 47 ఆదేశిక సూత్రాల ప్రకారం ప్రజల ఆరోగ్యం కోసం మద్యం వినియోగాన్ని తగ్గించే బాధ్యత రాష్ట్రాలదే . గుజరాత్, బీహార్, మిజోరాం నాగాలాండ్ వంటి రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతమైన లక్షద్వీప్ పూర్తిగా మద్యనిషేధాన్ని అమలు చేసి పొందిన సామాజిక ప్రయోజనాలను ఆదర్శంగా తీసుకున్నట్లుగా కనిపిస్తున్నాయి. మణిపూర్‌లోని కొన్ని జిల్లాల్లో మద్యంపై పాక్షిక నిషేధం ఉంది అన్నారు. పతంజలి యోగ సమితి అధ్యక్షులు పాండు మాట్లాడుతూ మద్యం అమ్మకాలతో ప్రభుత్వానికి సంపద వస్తుంది, దానితో రాష్ట్ర అవసరాలు తీరుతాయన్న ఆలోచన సబబు కాదు . మద్యం ద్వారా కొంత ఆదాయం వచ్చినా, ప్రజల ఆరోగ్యం, కుటుంబ శాంతి, పని సామర్థ్యంపై పడే దుష్ప్రభావం ఆ ఆదాయానికి ఎన్నో రెట్లు ఎక్కువ. మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి తన నియోజకవర్గంలో మద్యం దుకాణాలు మధ్యాహ్నం 1 గంట నుండి రాత్రి 9 గంటల వరకు మాత్రమే, పర్మిట్ దుకాణాలు సాయంత్రం 6 గంటల నుండి మాత్రమే తెరుచుకోవాలి అని నిర్ణయం తీసుకోవడం ప్రజల ఆరోగ్యానికి, గ్రామీణ పనిసంస్కృతికి ఎంతో మేలు చేస్తుంది అని మద్యం అమ్మకాలు నెమ్మదిగా తగ్గుతూ వస్తే యువత మద్యానికి దూరంగా ఉండే అవకాశాలు ఉన్నాయి అని మాదకద్రవ్యాలు బారిన పడకుండా ఉంటారు . మన రాష్ట్రంలో కూడా మద్యం అమ్మకాలను దశలవారీగా అమ్మకాలను తగ్గించే ప్రయత్నం చేస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. ఈ చర్యలు గ్రామీణ పనిసంస్కృతిని బలోపేతం చేస్తాయి. దేశం ,రాష్ట్రం మన ప్రాంత అభివృద్ధి చెందాలంటే ప్రజల ఆరోగ్యం, ఉత్పాదకత కీలకం. మద్యం వినియోగాన్ని తగ్గించడం అనే రాజ్యాంగబద్ధమైన బాధ్యతను ఈ నిర్ణయం నెరవేర్చుతోంది. ఈ సరైన దిశలో తీసుకున్న చర్యలు రాష్ట్రవ్యాప్తంగా కూడా ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, మాజీ సర్పంచ్ దేశం నరేందర్ రెడ్డి ప్రభావతి కొండేటి నరసింహ పతంజలి యోగ సమితి జిల్లా అధ్యక్షులు పాలకూర్ల పాండు గౌడ్ ఈసీ విద్యాసాగర్ పాఠశాల కరస్పాండెంట్ కట్ల భాస్కర చారి, ఆయుష్ యోగ శిక్షకులు సైదులు, ప. సాత్విక్, వార్డ్ మెంబర్లు శివ వనజ రమ్య శంకర్ , గడ్డం యాదయ్యాజాన్సి, పీ. పాపయ్య, మాజీ సర్పంచ్లు చెన్నగోని విజయ లక్ష్మి కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ లో నాలుగున జరిగే సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, ఎస్పీ పవర్





**మిర్యాలగూడ , ఫిబ్రవరి 2:-( ప్రభాత సూర్య):** ఈనెల 4 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి మిర్యాలగూడ మండల పర్యటన సందర్భంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి మిర్యాలగూడ సమీపంలోని గూడూరు శివారులో రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగసభ ప్రాంగణం, హెలిపాడ్ తదితర ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని, బహిరంగ సభ వేదిక, బహిరంగ సభకు హాజరయ్యే ప్రజలకు కుర్చీలు, తాగునీరు, బ్యారికేడింగ్, అభివృద్ధి కార్యక్రమాల శిలాఫలకాలు, తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. బహిరంగ సభకు వచ్చే అప్రోచ్ రోడ్లు, హెలిప్యాడ్, బ్యారికేడింగ్, భద్రత తదితర అంశాలపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా వివిధ శాఖలకు కేటాయించిన విధులను తూ.చ తప్పకుండా పాటించాలని ఆదేశించా రు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్, మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్రాజు, ఆర్ అండ్ బి ఈఈ శ్రీధర్ రెడ్డి, డిపిఓ శంకర్ నాయక్, స్థానిక మున్సిపల్ కమిషనర్ జి,శ్రీనివాస్, తహసీల్దార్ శ్రీనివాస్,ఇతర అధికారులున్నారు.



## ఎంజేపీటీలోని విద్యార్థులకు వైద్య పరీక్షలు

**చౌటుప్పల్.ఫిబ్రవరి 02. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మండలం, తూప్రాన్ పేట గ్రామ పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల, కళాశాలలో సోమవారం ఆర్.బి.ఎస్.కే చెందిన వైద్యులు ప్రిన్సిపాల్ బి శిరీష ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి సమస్యలు ఉన్నవారికి మందులను అందజేశారు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్య పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఎంజేపీటీ పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ బి శిరీష,డాక్టర్ ఎం అనిత, ఫార్మసిస్ట్ బి లావణ్య, ఏఎన్ఎం ఏ పద్మ, పాఠశాల హెచ్ ఎస్ లు అరుణ,శశికళ పాల్గొన్నారు.

## 19 వ డివిజన్ లోఇంటింటికి ప్రచారం

**బిజెపి పార్టీ అభ్యర్థి ఆకునూరి సత్యనారాయణ**



**నల్గొండ ప్రభాత సూర్య :** నరేంద్ర మోడీ, సహకారంతో నల్గొండ కార్పొరేషన్ 19 డివిజన్ని మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆకునూరి సత్యనారాయణ అన్నారు అన్నారు. సోమవారం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ 19 డివిజన్ బిజెపి పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి ఆకునూరి సత్యనారాయణ లను అభ్యర్థి గెలిపించాలని కోరుతూ పార్టీ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. బిజెపి పార్టీ సంక్షేమ పథకాలు వివరిస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహించిన ఈనెల 11న జరిగే కార్పొరేషన్ ఎన్నికలలో ఆకునూరి సత్యనారాయణ పార్టీ అభ్యర్థి ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో 19 డివిజన్ లో బిజెపి పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించి బిజెపి పార్టీకి మరింత బలం ఇవ్వాలని కోరారు. ఈ ప్రచారంలో కాలనీవాసులు, బిజెపి పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## 33 వ డివిజన్లో ఇంటింటికి ప్రచారం

**బిజెపి పార్టీ అభ్యర్థి కుంభం జ్యోతి వెంకటరెడ్డి**




**నల్గొండ ప్రభాత సూర్య :** నరేంద్ర మోడీ, సహకారంతో నల్గొండ కార్పొరేషన్ 31 డివిజన్ని మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని కుంభం జ్యోతి వెంకటరెడ్డి అన్నారు అన్నారు. సోమవారం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ 33 డివిజన్ బిజెపి పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి కుంభం జ్యోతి వెంకట్ రెడ్డి లను అభ్యర్థి గెలిపించాలని కోరుతూ పార్టీ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. బిజెపి పార్టీ సంక్షేమ పథకాలు వివరిస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహించిన ఈనెల 11న జరిగే కార్పొరేషన్ ఎన్నికలలో బిజెపి పార్టీ అభ్యర్థి కుంభం జ్యోతి ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో 33డివిజన్ లో బిజెపి పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించి బిజెపి పార్టీకి మరింత బలం ఇవ్వాలని కోరారు. ఈ ప్రచారంలో మాధగోని శ్రీనివాస్, మిరియాల సత్తయ్య, యాదయ్య, విజయలక్ష్మి, జయసుధ, పవన్ సాయి, హరి, శ్రీను కాలనీవాసులు, బిజెపి పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ సాధారణ మున్సిపాలిటీ ఎన్నికల్లో నలుగురు అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరణ...



**ఆలేరు ఫిబ్రవరి 2 ప్రభాత సూర్య:** ఆలేరు మున్సిపాలిటీ ఎన్నికల్లో రెండవ సాధారణ మున్సిపాలిటీ ఎన్నికల భాగంగా సోమవారం రోజున మూడో వార్డు నుండి భేతి రాములు, ఐదో వార్డ్ నుండి మోరిగాడి వెంకటేశ్వర్లు, 8వ వార్డు నుండి పాసి కంటి ఉమాదేవి, మరియు పదో వార్డు నుండి హసినా బేగం మొత్తం నలుగురు అభ్యర్థులు అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎలక్షన్ స్పెషల్ అధికారి ఆర్డీవో కృష్ణారెడ్డి, సహాయ జిల్లా ఎన్నికల అధికారి మరియు కమిషనర్ కే. శ్రీనివాస్ రెడ్డి, రిటర్నింగ్ అధికారులు వి. ఆంజనేయులు, ఎం. సత్య ఆంజనేయ ప్రసాద్, పి. అనురాధ, హేమంత్ కుమార్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు వెంకటేష్, ఎం. తిరుపతిరెడ్డి, కే. ఉమా శంకర్, ఎస్. సత్తిరెడ్డి, సిహెచ్. ఉదయ్ కుమార్ , మున్సిపల్ మేనేజర్ జగన్మోహన్ మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో త్యాగరాజ ఆరాధన





**పటాన్చెరు ఫిబ్రవరి 2 ప్రభాత సూర్య :** మండలం లోని గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్-లలిత, ప్రదర్శన కళల విభాగం ఆధ్వర్యంలో సోమవారం త్యాగరాజ ఆరాధన -- 2026 వేడుకలను సంగీత కార్యక్రమాల ద్వారా ఘనంగా నిర్వహించి, ఆయనకు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, కర్ణాటక సంగీతాన్ని ఓపెన్ ఎలక్టివ్ గా, మైనర్ ప్రోగ్రామ్ గా ఎంపిక చేసుకున్న విద్యార్థులు త్యాగరాజ కీర్తనలను హృద్యంగా ఆలపించారు. వారికి వయోలిన్ పై మహావాది వాసు, మృదంగంపై ఎం.చంద్రకాంత్ సహకారం అందించగా, వారి సహకారం ప్రదర్శన ఆధ్యాత్మిక లోతును, సంగీతంపై శ్రద్ధను పెంచాయి. తొలుత ఈ ప్రదర్శన ఆనందు మురళి, మృదు రవళిల 'ఎందరో మహానుభావులు..'తో ఆరంభమై, ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది. ఆ తరువాత మృదు రవళి ఒంటరిగా 'నమో నమో రాఘవ', 'మనవ్యాలకించర..', 'బాల కనక మయా..', ఆ తరువాత చారుకేశి రాగం, అంతకు మించి ఆలాపన, తాళం, పల్లవిల మేళవింపు, వాద్య సహకార జుగల్ బందీతో అలరించారు. 'ఆడమోదిగలడే..', 'హరిదాసులు వెడలె ముచ్చటకని..' వంటి చక్కని పాటలతో ప్రేక్షకులను మైమరించారు. ఇక విద్యార్థులు 'రామా కోదండ రామా.. కళ్యాణ రామా..', గంధము పూయరుగా.. పన్నీరు గంధము పూయరుగా..' ప్రదర్శనలు ప్రేక్షకుల మన్ననలను చూరగొని, కరతాళ ధ్వనులతో వేదిక మార్మోగింది. ఈ ప్రదర్శనలు త్యాగరాజ కవి యొక్క ఆధ్యాత్మిక లోతును, సంగీత వారసత్వాన్ని అద్భుతంగా ఆవిష్కరించాయి.శాస్త్రీయ సంగీతం, నృత్యం, సంప్రదాయాన్ని మేళవించి, నిర్వహించిన ఈ ఆరాధన సుసంపన్నమైన సాంస్కృతిక అనుభవాన్ని అందించడమే గాక, మనదేశ గొప్ప కళాత్మక వారసత్వాన్ని కాపాడటానికి గీతం యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించింది.లలిత, ప్రదర్శన కళల విభాగం సమన్వయకర్త డాక్టర్ వై.లలితా సింధూరి పర్యవేక్షణలో, అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఆనందు మురళి, దర్భా మృదురవళి ఈ ఆరాధనా కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

## ఎలక్షన్ కోడ్ ను ఖచ్చితంగా అమలు చేయాలి...

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు....



**ఆలేరు ఫిబ్రవరి 2 ప్రభాత సూర్య...:** ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ నామినేషన్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, ఎన్నికల విధుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సూచించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా సోమవారం రోజున ఆలేరు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్. నామినేషన్ ఫారములు, రిజిస్టర్ లను పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ స్క్రూటీని, అప్పీళ్ల పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన తదితర ప్రక్రియ పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈనెల మూడవ తేదీన బరిలో నిలిచిన అభ్యర్థులు తుది జాబితాను ముద్రణ చేస్తామని వెల్లడించారు. 11వ తేదీ పోలింగ్ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, 13 తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టి తుది ఫలితాలు ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎలక్షన్ స్పెషల్ అధికారి ఆర్డిఓ కృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ కే. శ్రీనివాసరెడ్డి, రిటర్నింగ్ అధికారులు వి. ఆంజనేయులు, సత్య ఆంజనేయ ప్రసాద్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, మున్సిపల్ మేనేజర్ జగన్మోహన్ మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ చైర్మన్ కైవాసం చేసుకోవాలి.. మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్...



**ఆలేరు ఫిబ్రవరి 2 ప్రభాత సూర్య.:** ఆలేరు పట్టణంలో స్థానిక కమలమ్మ జనార్దన్ ఫంక్షన్ హాల్లో మున్సిపల్ ఎన్నికల ప్రచారం భాగంగా మున్సిపల్ కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నటువంటి బిఆర్ఎస్ అభ్యర్థులకు గెలుపు కొరకు తీసుకోవలసిన జాగ్రత్త చర్యలు గురించి వివరించారు. పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పైన వ్యతిరేకత ప్రజలలో చాలా ఉందని చెప్పారు. సీట్ కు కెసిఆర్ ను పిలవడం కక్ష సాధించడమేనని పేర్కొన్నారు. ఆ లేదు మున్సిపల్ చైర్మన్ కైవసం చేసుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజీ జెడ్పిటిసి బొట్ల పరమేశ్వర్, జంపాల దశరథ, మాదాని ఫిలిప్స్, బేతి రాములు, కోరుకొప్పుల కిష్టయ్య, జెల్లి నరసింహులు, ఏసి రెడ్డి మహేందర్ రెడ్డి, కర్రె అశోక్, గిరిరాజు వెంకటయ్య, కందుల శంకర్ ,జూకంటి ఉప్పలయ్య, దయ్యాల సంపత్,ఎండి మాదాస్, ఎండి గోరెమియ, జూకంటి పెద్ద ఉప్పలయ్య ,ఎండి జమాల్, క్యాసగల అనసూయ, చింతకింది చంద్రకళ, మొరిగాడి ఇందిర, సీసా మహేశ్వరి, యాట విజయలక్ష్మి, ముల్లకుల కవిత, పార్టీ పరిధిలో 12 వార్డు అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తున్న ఎనిమిదో వార్డు కౌన్సిలర్ బిజెపి అభ్యర్థి బోట్ల సంపత్.....



**ఆలేరు ఫిబ్రవరి 2 ప్రభాత సూర్య:** ఆలేరు మున్సిపల్ ఎన్నికల బరిలో ఎనిమిదో వార్డు కౌన్సిలర్ బిజెపి అభ్యర్థి బోట్ల సంపత్ సోమవారం రోజున జోరుగా ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. మోదీ ప్రభుత్వం సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ బిజెపి అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే ఈ వార్డును అభివృద్ధి దిశలోకి తీసుకెళ్తానని తెలిపారు. గతంలో సంఘ సేవ మిత్ర సమితి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని. మహిళలకు శిక్షణ ఇచ్చి కుట్టు మిషన్లు ఉచితంగా పంపిణీ చేసి ఉపాధి కల్పించామని తెలిపారు. స్కూల్ పిల్లలకు స్కూళ్లలో నోట్ బుక్స్ ఉచితంగా అందజేశామని అలాగే కరోనా సమయంలో నిరుపేదలకు ఉచితంగా నిత్యవసర సరుకులు పంపిణీ చేశామని అన్నారు. విద్య, వైద్యం, ఉచిత బస్తి ట్యూషన్లు సామాజిక సేవ రంగాల్లో అందించమని తెలిపారు. ఎనిమిదో వార్డు ప్రజలు నన్ను గెలిపిస్తే అనేక ఇంకా కార్యక్రమాలను చేపడతానని 24 గంటలు అందుబాటులో ఉంటానని తెలిపారు. పువ్వు గుర్తుకు ఓటు వేసి ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు.

## ఆలేరు మున్సిపాలిటీలోని 12 వార్డులలో కాంగ్రెస్ విజయం ఖాయం



**యాదాద్రి భువనగిరి జిల్లా:** ఆలేరు మున్సిపాలిటీలోని 12 వార్డులలో కాంగ్రెస్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు ఆలేరు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఎండి బాబా.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 2 సంవత్సరాలలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,సన్నబియ్యం,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు,గృహ జ్యోతి లాంటి అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిందని తెలిపారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా మహిళా శక్తి పథకం ద్వారా వడ్డీ లేని రుణాలను మహిళా సంఘాలకు మంజూరు చేసిందని చెప్పారు.గోదావరి జలాల ద్వారా ఆలేరు నియోజకవర్గానికి నీళ్ళు తీసుకువచ్చి చెరువులను నింపి ఆలేరు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత ఆలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వ బీర్ల ఐలయ్యకు మాత్రమే దక్కిందని అన్నారు.

# ప్రచారంపై పార్టీల ఫోకస్

**మున్సిపాలిటీలో గెలుపే లక్ష్యంగా వ్యూహాలు**

**జోరందుకున్న ఇంటింటి ప్రచారాలు**

**రెబలుకు బుజ్జగింపులు**

**వనపర్తి ప్రభాత సూర్య ప్రతినిధి:** మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా రాజకీయ పార్టీల నాయకులు ప్రచారాన్ని ముమ్మరంగా చేపడుతున్నారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తవడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారంపై దృష్టి సారిస్తున్నారు. ప్రచారానికి తక్కువ సమయం ఉండడంతో అభ్యర్థుల కుటుంబ సభ్యులు కాలనీల్లో తిరుగుతూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ వార్డుల అభివృద్ధి దృష్ట్యా ఈ ఎన్నికల్లో తమని ఆశీర్వదించాలని కోరుతున్నారు. మరోపక్క సోషల్ మీడియా మాధ్యమాల్లో సైతం ప్రచారం నిర్వహిస్తున్నారు. గెలుపే లక్ష్యం గా తమ మద్దతు దారులతో కలిసి వ్యూహాలకు పదును పెడుతున్నారు. అన్ని వార్డుల్లో గెలుపు కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ బీజేపీ,ఇతర పార్టీల నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. వనపర్తి జిల్లా కేంద్రం మున్సిపాలిటీ ఉండడం 33 వార్డులకు 385 నామినేషన్లు దాఖలు అయ్యాయి అమరచింత మున్సిపల్ కి 10 వార్డు లు ఉండగా 97. ఆత్మకూర్ మున్సిపల్ కు 10 వార్డు లు ఉండగా103.కొత్తకోట మున్సిపల్ కు 15 వార్డు లు ఉండగా 123. పెబ్బేరు మున్సిపల్ కు 12 వార్డ్ లు ఉండగా104. వనపర్తి జిల్లాలో 5 మున్సిపాలిటీలకు మొత్తంలో 812 నామినేషన్లు రావడంతో తీవ్ర పోటీ నెలకొనడంతో ప్రధాన పార్టీలకు మున్సిపల్ ఎన్నికలు సవాల్ గా మారాయి.



**3న తుది జాబితా**

మున్సిపల్ నామినేషన్లలో వనపర్తి మున్సిపాలిటీలో అత్యధికంగా పోటాపోటీగా నామినేషన్లు దాఖలు అయ్యాయి.మొదటిరోజు మందకోడిగా దాఖలైన నామినేషన్లు చివరి రోజు అధికంగా దాఖలయ్యాయి.కాంగ్రెస్ పార్టీతో పాటు బిఆర్ఎస్. బిజెపి స్వతంత్ర అభ్యర్థులు సైతం పోటీపడ్డారు. ఇప్పటికే నామినేషన్ల పరిశీలన పూర్తి కావడంతో మంగళవారం రోజు నామినేషన్లు ఉపసంహరణకు గడువు ఉండగా అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల జాబితా వెలువడనుంది.

**వార్డుల్లో ఎన్నికల కోలాహలం**

వార్డుల వారీగా ఎన్నికల్లో పోటీకి అభ్య ర్థుల నామినేషన్ దాఖలు ప్రక్రియ పూర్తి కావడంతో అభ్యర్థుల ప్రచారాలతో ఎన్ని కల కోలాహలం నెలకొన్నది. మున్సిపల్ ఎన్నికల్లో రిజర్వేషన్లు కలిసి రావడంతో ఒకే సామాజిక వర్గానికి చెందిన వారి మధ్య ప్రధాన పోటీ ఉండడంతో ఎన్నికలు రసవత్త రంగా మారాయి. వనపర్తి. పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ పదవి జనరల్ మహిళకు ఖరారు కాగా, కొత్తకోట. ఆత్మకూరు బీసీ మహిళా కు అమరచింత మున్సిపల్ చైర్మన్ కు జనరల్ కు రిజర్వ్ కావడంతో ఆయా సామాజిక వర్గాల వారు కౌన్సిలర్లుగా బరిలో నిలిచారు. రిజర్వేషన్లు అనుకూలించిన అభ్యర్థులు తొలుత కౌన్సి లర్లుగా గెలవడం ద్వారా పార్టీ ఆశీస్సులతో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు పొందేందుకు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఇంటింటికి తిరుగుతూ తమకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.

**విజయమే లక్ష్యంగా**

మున్సిపల్ ఎన్నికల్లో ఛైర్మన్ పీఠాలను కైవసం చేసుకునేందుకు ప్రధాన పార్టీల అధినేతలు జిల్లా నాయకులకు దిశా నిర్దేశం చేస్తున్నారు. ఇప్పటికే పలు పార్టీల జిల్లా ఇన్చార్జ్ జిల్లా కేంద్రంలో మకాం వేసి అభ్యర్థులను సమన్వయం చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. కాగా,అధికార కాంగ్రెస్ పార్టీలో రెబల్స్ తలనొప్పిగా మారింది. ప్రధాన పార్టీలు ఇప్పటికే అభ్యర్థులను ప్రక టించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నూతన అధ్యక్షుడు శివసేన రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి ప్రచారం నిర్వహిస్తూ కార్యకర్తల్లో ఉత్తేజాన్ని నింపుతున్నారు.

కొత్తకోట మున్సిపాలిటీలలో బీఆర్ఎస్ పార్టీ తరపున ఇంచార్జి గా ఉన్న రంగినేని అభిలాష్ రావు పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం నిర్వహిస్తున్నారు.

పార్టీల వారీగా అభ్యర్థులు ఎన్నికల్లో సర్వశక్తులు ఒడ్డుతూ అన్ని వర్గాలని కలుస్తూ టికెట్ ఆశించి భంగపడ్డ ఆశావహులను కలుస్తూ వీలైన హామీలు ఇస్తూ కుల సంఘాల పెద్దలను కలిసి ఆశీర్వదించాలని తమ గెలుపుకు సహకరించి అభివృద్ధికి అవకాశం ఇవ్వాలని అభ్యర్థులు ఓటర్లను వేడుకుంటున్నారు.



## గెలిపించండి ఒకటో వార్డును అన్ని విధాల అభివృద్ధి చేస్తాను.. కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి చింతలపాణి సునీత శ్రీనివాస్ రెడ్డి........

**ఆలేరు ఫిబ్రవరి 2 ప్రభాత సూర్య:** ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో ఒకటో వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ అభ్యర్థి చింతలపాణి సునీత శ్రీనివాస్ రెడ్డి సోమవారం రోజున ఒకటో వార్డులో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో వార్డును అభివృద్ధి దిశలోకి తీసుకెళ్లాలని మళ్లీ మీరు ఆశీర్వదిస్తే ఎమ్మెల్యే, ఎంపీ సహకారంతో ఇంకా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ, నాయకులు చింతలపాణి శ్రీనివాస్ రెడ్డి, రసూల్, మధు, మాటూరి జానమ్మ, కాంగ్రెస్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాదపాక మల్లమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పారునంది భాస్కర్.....



**ఆలేరు ఫిబ్రవరి 2 ప్రభాత సూర్య :** ఆలేరు మండలంలో కొల్లూరు గ్రామంలో ఇటీవల చనిపోయిన గ్యాదపాక మల్లమ్మ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఫారునంది భాస్కర్ ఈ సందర్భంగా వారి కుటుంబకి 10000 రుపాయలు సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో కొల్లూరు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్ రెడ్డి, కొల్లూరు సర్పంచ్ జనగాం సుధారాణి శ్రీపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ యాదవ్, గ్రామ మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య , కొల్లూరు ఉప సర్పంచ్ గాజుల దశరద కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు గ్యాదపాక దీప, వార్డ్ మెంబర్ లు అచ్చినీ బిక్షపతి, గ్యాదపాక అరుణ, ఎండి మస్తాన్ బుసిగంపల ఆంజయ్య, కాంగ్రెస్ నాయకులు గ్యాదపాక యాదగిరి, గాజుల అంజయ్య, ఎండి జీయాలక్ ,గ్యాదపాక మల్లేష్ , దార బాలస్వామి ,తెడ్డు బిక్షపతి, ముద్దేపాక గణేష్ ,గ్యాదపాక కిష్టయ్య ,ధర కుమార్, మరియు గ్యాదపాక వినయ్, యూత్ కాంగ్రెస్ నాయకులు గాజుల కరుణాకర్ ఎండి ఇమ్రాన్ బరపాటి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి..

**నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి కావాల్సిందే..**

**అతి త్వరలో మినీ ఫంక్షన్ హాళ్లు, కమ్యూనిటీ హాళ్ళ ప్రారంభం..**

**చెరువులు, కుంటలు ఆక్రమణలపై ఉక్కుపాదం మోపండి..**

**రెండు ఎకరాల్లో స్లాటర్ హౌస్..**

జిహెచ్ఎంసి సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్


**పటాన్చెరు ఫిబ్రవరి 2 ప్రభాత సూర్య:** అమీన్పూర్, పటాన్చెరు బల్దియా సర్కిల్ల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని.. నాణ్యత ప్రమాణాల్లో రాజీ పడకుండా నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు. సోమవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి, రెవెన్యూ, ఇంజనీరింగ్ శాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పటాన్చెరు అమీన్పూర్ సర్కిల్ల పరిధిలోని డివిజన్లో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతి నివేదికలపై చర్చించారు. ప్రధానంగా మినీ ఫంక్షన్ హాళ్లు, కమ్యూనిటీ హాళ్లు, ఇండోర్ స్టేడియం, అంతర్గత మురుగునీటి కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణ పనులలో వేగం పెంచాలని సూచించారు. పటాన్చెరు డివిజన్ పరిధిలో నిర్మిస్తున్న వార్డు కార్యాలయాన్ని ప్రత్యేకతను పూర్తి చేయాలన్నారు. ముత్తంగి డివిజన్ పరిధిలోని పాటి గ్రామ పరిధిలోగల వివేకానంద స్టేడియం అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 27 కోట్ల రూపాయలు మంజూరు చేశాయని.. పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. టెండర్లు పూర్తయిన పనులను వెంటనే ప్రారంభించాలని.. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని సూచించారు. పటాన్చెరు డివిజన్ పరిధిలో రెండు ఎకరాల విస్తీర్ణంలో స్లాటర్ హౌస్ (పశు వదశాల) నిర్మించబోతున్నట్లు తెలిపారు. 10 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో..ఆధునిక వసతులతో.. నూతన టెక్నాలజీతో నిర్మాణం చేయబోతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూములలో లేఔట్లు, అనుమతి లేని నిర్మాణాలు, అక్రమంలో కొనసాగకుండా క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తూ .. కబ్జాదారుల పైన ఉక్కుపాదం మోపాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పటాన్చెరు డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, పటాన్చెరు ఎమ్మార్వో హరిబాబు, రామచంద్రపురం తహసిల్దార్ సరస్వతి, విద్యుత్ శాఖ డి ఈ భాస్కరరావు, నీటిపారుదల శాఖ ఈ ఈ భీమ్, డి ఈ రామస్వామి, జిహెచ్ఎంసి ఈఈ సురేష్, డిఈ కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.



# కె సి తండాలో చెరువులో పడి ఇద్దరు చిన్నారులు మృతి

**విషాద ఛాయలో కేసి తండా గ్రామస్తులు**





**మహేశ్వరం ప్రతినిధి (ప్రభాత సూర్య):** ప్రమాదవశాత్తు చెరువులోపడి ఇద్దరు చిన్నారులు మృతి చెందిన ఘటన రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కేసీ తండాలో చోటు చేసుకుంది.గ్రామస్తుల అంచనా ప్రకారం..సరదాగా ఆడుకుంటూ చెరువు వద్దకు వెళ్లిన కేసీ తండాకు చెందిన జటావత్ రిషి(6), జటావత్ బద్రీనాథ్(8) ఆదివారం సెలవు కావడంతో గ్రామంలో ఆడుకునేందుకు మధ్యాహ్న సమయంలో ఇంటినుంచి వెళ్లారు. రాత్రి అయిన ఇంటికి రాకపోవడంతో కుటుంభ సభ్యులు మహేశ్వరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసి మహేశ్వరం పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఆడుకుంటూ వెళ్లి గ్రామ సమీపంలో ఉన్న కొత్వాల్ చెరువులో పడిపోయారని అనుమానంతో చెరువులో పోలీసులు, రిస్క్యూ టీం సిబ్బంది చెరువులో గాలింపు చర్యలు ఆదివారం రాత్రి నుండి చేపట్టగా కొన్ని గంటల తర్వాత సమయం సోమవారం ఉదయం జటావత్ రిషి(6), జటావత్ బద్రీనాథ్(8) మృతదేహాలను వెలికితీశారు. పోస్టు మార్టూమ్ నిమిత్తం ఇద్దరి మృతదేహాలను ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు చిన్నారులు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# విద్యార్థుల భవిష్యత్ మార్చేది పాఠశాలలోనే : సర్పంచ్ పాలకూరి రమాదేవి

**బాలికల పాఠశాల ఆకస్మిక తనిఖీ**

**మెనూ ప్రకారం భోజనం అందించాలి**

**మౌలిక వసతులపై పై అధికారుల దృష్టికి తీసుకెళ్తా**

**సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్**



**మునుగోడు, ఫిబ్రవరి 02(ప్రభాత సూర్య):** విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదవాలని సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ అన్నారు..మునుగోడు మండల కేంద్రంలోని కమ్మగూడెంలో గల మహాత్మా జ్యోతిబా పూలే బాలికల పాఠశాలను సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.. విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు..వంటగది,స్టోర్ రూమ్ లోని సరుకులు బియ్యం, నూనె పప్పు దినుసులు, వంట సరుకులను,మెనూ రిజిస్టర్ ను పరిశీలించారు..విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు...పాఠశాలలో జరిగిన మాక్ డ్రిల్ ,ప్రేర్ లో పాఠశాల విద్యార్థులు సర్పంచ్ కు ఘనంగా స్వాగతం పలికారు ..విద్యార్థుల నుండి సర్పంచ్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ తీర్చదిద్దేదీ పాఠశాలలో ఉపాధ్యాయులే అన్నారు..విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు గ్రామానికి తమ తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు..కచ్చితంగా మెనూ పాటించాలన్నారు..పాఠశాలలో మెరుగయిన సౌకర్యాలు కల్పించడానికి పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధికి సహకరిస్తామన్నారు..పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి,వార్డు సభ్యులు పందుల గంగాధర్ పాఠశాల సిబ్బంది విద్యార్థులు ఉన్నారు...



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.